# ప్రజాశక్తి

మంగళవారం 11 జులై 2023 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

విజయవాడలో జరిగిన ధర్నాలో అంగన్వాడీలు

మచిలిపట్నంలో జరిగిన ధర్నాలో అంగన్వాడీలు

మచిలిపట్నంలో వంటావార్పు

# కదంతొక్కిన అంగన్వాడీలు

**● దద్దరిల్లిన ధర్నా చౌక్‌లు ● 36 గంటల ధర్నాలు ప్రారంభం ● వంటా వార్పు, అక్కడే నిద్ర**

**ప్రజాశక్తి - విజయవాడ, కలెక్టరేట్ (కృష్ణా)**

అంగన్‌వాడీల సమస్యలపై ఈనెల 12న జరిగే రాష్ట్ర మంత్రివర్గం సమావేశంలో సమగ్రంగా చర్చించి, నిర్ణయం తీసుకోనట్లయితే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) నేతలు హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా యూనియన్ ఆధ్వర్యాన సోమవారం ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ, కృష్ణాజిల్లా మచిలీపట్నం ధర్నా చౌక్‌లలో అంగన్వాడీలు 36 గంటల ధర్నాలు చేపట్టారు. ఈ ధర్నాల్లో ఐసిడిఎస్‌కు బడ్జెట్ పెంచాలని, సుప్రీంకోర్టు తీర్పుకనుగుణంగా వేతనాలు పెంచాలని, ఐసిడిఎస్ పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి నశించాలని అంగన్వాడీలు చేసిన నినాదాలతో విజయవాడ, మచిలీపట్నం ధర్నా చౌక్‌లు దద్దరిల్లాయి. ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల నలుమూలల నుండి వచ్చిన వేలాది మంది అంగన్వాడీలతో ఆయా ధర్నా చౌక్‌లు కిక్కిరిసిపోయాయి. ప్రభుత్వ వైఖరికి నిరసనగా అంగన్వాడీలు వంటా–వార్పు కార్యక్రమాలను నిర్వహించారు. ధర్నా చౌక్‌లలోనే వంట చేసి భోజనం చేశారు. వాతావరణం అనుకూలించకపోయినా రాత్రి వేళ కూడా అక్కడే నిద్రించారు. తమ (మిగతా 6లో)

విజయవాడలో అభివాదం చేస్తున్న నేతలు

విజయవాడ ధర్నా చౌక్‌లో నిద్రిస్తున్న అంగన్వాడీలు

# 'వై స్క్రీన్' వేలం ?

**● రూ.1.12 కోట్లు ఎగనామం ● గతేడాది జూన్ నుంచి మూసివేత**

**ప్రజాశక్తి - విజయవాడ :**

నగరంలోని పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్ ఎరైవల్ బ్లాక్‌లో ఉన్న 'వై స్క్రీన్' సినిమా హాలును వేలం వేయడానికి ఆర్‌టిసి అధికారులు రంగం సిద్ధం చేశారు. ఈ సినిమా హాలు యజమాని ఎపిఎస్ ఆర్‌టిసికి అద్దె రూపంలో రూ.1.12 కోట్ల వరకు ఎగనామంపెట్టాడు. ఇది గత ఏడాది జూన్ 10వ తేదీ నుండి మూతపడింది. గతేడాది అక్టోబర్ నుంచి ఆర్‌టిసికి అద్దె చెల్లించాల్సి ఉన్నా నయాపైసా చెల్లించలేదని, కనీసం సరైన సమాధానం కూడా చెప్పకుండా యజమాని మొహం చాటేశాడని తెలిసింది. వివరాల్లోకి వెళితే...ఎపిఎస్ ఆర్‌టిసితో రత్నకుమార్ అనే వ్యక్తి ఒప్పందం కుదుర్చుకుని 2015లో బస్‌స్టేషన్‌లోని ఎరైవల్ బ్లాక్‌లో 129+129 సీట్ల సామర్థ్యంతో 'వై స్క్రీన్' సినిమా హాలును రెండు స్క్రీన్లతో ఏర్పాటు చేశాడు. ఆసియాలో అతి పెద్ద బస్‌స్టేషన్‌గా గుర్తింపు పొందిన పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్ నుండి రోజుకు లక్షన్నర మందికి పైగా రాకపోకలు సాగిస్తుంటారు. బస్‌స్టేషన్‌కు వచ్చే ప్రయాణికులకు కొద్దిసేపు ఎంటర్‌టైన్‌మెంట్ ఉండాలనే ఉద్దేశంతో అప్పటి ఆర్‌టిసి ఎమ్‌డి నండూరి సాంబశివరావు ఈ సినిమాహాలు ఏర్పాటుకు అనుమతులు ఇవ్వడం, చకాచకా పూర్తి కావడం తెలిసిందే. 'వై స్క్రీన్' ఏర్పాటు దగ్గర నుంచి (కోవిడ్ కాలం మినహా) దానిని మూసివేసే వరకు వరకూ కొత్త సినిమాలు బాగా ఆడాయని, కలెక్షన్లు కూడా ఆశించిన మేరకు వచ్చాయని ఆర్‌టిసి అధికారులు చెబుతున్నారు. అయితే రాబడి వచ్చిన సమయంలో బాగా సొమ్ము చేసుకున్న హాలు యజమాని... ఆ తర్వాత ఏకంగా అద్దె చెల్లించకుండానే మూసివేసి వెళ్లిపోయాడు. ఈ నేపథ్యంలో ఆర్‌టిసితో ముందస్తుగా కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం నెలకు రూ.8 లక్షల చొప్పున ఇప్పటి వరకు రూ.1.12 కోట్ల మేర అద్దెతోపాటు బకాయిలకు 36 శాతం చొప్పున వడ్డీ చెల్లించాల్సి ఉందని ఆర్‌టిసి అధికారులు చెబుతున్నారు. అయితే కోవిడ్ కాలంలో నష్టం వచ్చిందని, ఆ తర్వాత కూడా పరిస్థితుల్లో మార్పు రాలేదని, ఇంత భారీ మొత్తం తాను చెల్లించలేనని, వడ్డీ తగ్గిస్తే (1/3) మిగిలిన దానిని చెల్లిస్తానని ఆర్‌టిసి అధికారులకు 'వై స్క్రీన్' యజమాని స్పష్టం చేసినట్లు తెలిసింది. ఇందుకు ఆర్‌టిసి అధికారులు నిరాకరించడమేగాక ఆ సినిమా హాలుకు విలువ కట్టి వేలం వేయడానికి సిద్ధమైనట్లు తెలిసింది. ఇందుకోసం చెన్నై నుంచి ఒక ప్రత్యేక బృందాన్ని ఇటీవల పండిట్ నెహ్రూ బస్టాండ్‌కు రప్పించి 'వై స్క్రీన్' విలువ చేస్తుందో అంచనా వేయించినట్లు తెలిసింది. మొత్తం రూ.2.50 కోట్ల వరకు విలువ చేస్తుందని ఆ బృందం నివేదిక ఇచ్చినట్లు తెలిసింది. దీంతో హాలు యజమానికి షోకాజ్ నోటీసు జారీ చేసి వేలం వేయడానికి సిద్ధమైనట్లు తెలిసింది.

వై స్క్రీన్

# రైతులకు రైస్ మిల్లర్ కుచ్చుటోపీ

**● ఆరు నెలలుగా డబ్బులివ్వని వైనం**
**● 60 మందికి రూ. 70 లక్షలు బకాయి**
**● దివాళా అస్త్రానికి సన్నాహాలు !**
**● ఆందోళనలో అన్నదాతలు**

సివిల్ సప్లయి మేనేజర్‌తో మాట్లాడుతున్న రైతులు

**ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి**

**ధాన్యం కొనుగోలు చేసిన ఓ రైస్ మిల్లర్ రైతులను నిలువునా ముంచాడు. కొనుగోలు చేసిన ధాన్యానికి డబ్బులు ఇవ్వకుండా ఎగనామం పెట్టేందుకు సిద్ధమయ్యాడు. దీంతో ఆరుగాలం శ్రమించి పంట పండించి విక్రయించిన అన్నదాతలు విలవిల్లాడుతున్నారు. సుమారు 60 మందికిపైగా రైతులు తమకు న్యాయం చేయాలని అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. అంతేగాక సోమవారం మచిలీపట్నం కలెక్టరేట్లో జరిగిన 'స్పందన' కార్యక్రమంలో తమకు న్యాయం చేయాలని కోరుతూ మూడోసారి విన్నవించుకున్నారు. బాధిత రైతులు తెలిపిన వివరాలను పరిశీలిస్తే...**

లక్ష్యం పూర్తయిందనే కారణం చూపుతూ ఈ ఏడాది జనవరి 24 నుంచి ఫిబ్రవరి 17వ తేదీ వరకు ప్రభుత్వం ధాన్యం సేకరణను నిలిపివేసింది. ఈసమయంలో కృష్ణాజిల్లా గుడ్లవల్లేరు మండలం పెంజెంద్రకు చెందిన రైతులు తమ ధాన్యం విక్రయానికి స్థానిక రైతు భరోసా కేంద్రం (ఆర్‌బికె), ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పిఎసిఎస్) అధికారులను సంప్రదించారు. ఈ అధికారుల సూచనలతోపాటు మండల తహశీల్దార్ మౌఖికంగా చెప్పడంతో బాపులపాడు మండలం కాకుళ్లపాడు గ్రామంలోని శ్యామలాంభ రైస్ మిల్లుకు ధాన్యాన్ని తోలారు. ఆ రైస్ మిల్లర్ 75 కిలోల బస్తాలను రూ.1530 చొప్పున రూ.70 లక్షలకుపైగా విలువైన ధాన్యాన్ని 60 మంది రైతుల నుంచి కొనుగోలు చేశాడు. కానీ ఇప్పటి వరకు ధాన్యం విక్రయించిన రైతులకు డబ్బులు చెల్లించలేదు. ఈ డబ్బుల గురించి మాట్లాడేందుకు ప్రయత్నించిన సందర్భాల్లో రైస్ మిల్లర్ అందుబాటులో లేకుండా తప్పించుకుతిరుగుతున్నాడు. దీంతో రైతులు ఆరా తీయగా, మిల్లు యజమాని దివాళా పిటీషన్‌కు సిద్ధమవుతున్నట్లు తెలిసింది. రూ.9 కోట్ల మేర అప్పులు, రూ.2 కోట్ల మేర ఆస్తులు చూపి రైతులకు ఎగనామం పెట్టే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిసింది. రూపాయికి పావలా ఇచ్చి సరిపెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని బాధిత రైతులు ఆందోళన చెందుతున్నారు.

**పట్టించుకోని గుడ్లవల్లేరు పోలీసులు**

తమకు రైస్‌మిల్లు యాజమాని చేస్తున్న అన్యాయంపై బాధిత రైతులు గుడ్లవల్లేరు పోలీసులను ఆశ్రయించారు. కానీ కేసు నమోదుకు నిరాకరించారు. దీంతో రైతులు జిల్లా ఎస్‌పి కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఎస్‌పి కార్యాలయం సిఫార్సులతో కేసు నమోదుకు గుడ్లవల్లేరు పోలీసులు సిద్ధపడినట్లు తెలిసింది. కానీ రూ.2 లక్షల దాటిన కేసులకు సంబంధించి ఉన్నతాధికారులే విచారణ చేయాల్సి ఉంటుందని గుడ్లవల్లేరు పోలీసులు చెబుతున్నారు. గతంలోనూ పామర్రుకు చెందిన రైస్ మిల్లు యాజమాని రైతులకు నగదు చెల్లించకుండా ఇబ్బందులు పెట్టాడు. చివరకు రూపాయికి 30 పైసలు మాత్రమే చెల్లించాడు. అధికారులు, నేతల అండదండలతోనే రైస్ మిల్లుల యజమానులు రైతులకు నగదు ఎగ్గొడుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.

**అప్పు లపాలయ్యా : వీరాబత్తిన వెంకటేశ్వరరావు, కౌలు రైతు**

లక్షలాది రూపాయలు అప్పులు చేసి పంటకు పెట్టుబడి పెట్టా. 40 కిలోల సారలు 430 రైస్‌మిల్లుకు తోలా. నాకు రూ.3,94,700 రావాలి. ఈ డబ్బులు వస్తేనే మళ్లీ వ్యవసాయం చేసేది. కానీ డబ్బులు రాకపోవడంతో అప్పులపాలయ్యా. వడ్డీలు పెరిగిపోతున్నాయి.

**పంటకు పెట్టుబడి ఎలా ? : అడుసుమిల్లి నాగేశ్వరరావు, రైతు**

నా ధాన్యాన్ని మిల్లుకు తోలి ఆరు నెలలైంది. 440 సారలకు రూ.4.04 లక్షల రావాలి. మళ్లీ నారుమళ్ళుపోశాం. మిల్లు యజమాని డబ్బులు ఇవ్వపోతే ట్రాక్టర్ కిరాయిలు, పనిచేసిన కూలీలకు ఎలా చెల్లించాలి. ఎరువులు ఎలా కొనాలి. అధికారులు డబ్బులు ఇప్పించి న్యాయం చేయాలి.

**మిల్లుకు బిల్లులు నిలిపేస్తాం : ఎ. శ్రీధర్; పౌరసరఫరాల సంస్థ మేనేజర్**

మిల్లరు నుండి రైతులకు డబ్బులు ఇప్పించేందుకు ప్రయత్నిస్తా. ఈ రైసు మిల్లుకు చెల్లించాల్సిన బిల్లులున్నాయి. అవి నిలిపివేస్తాం. ఆ మొత్తాన్ని రైతులకు ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటాం.

# అర్జీల పరిష్కారానికి సత్వరమే చర్యలు : కలెక్టర్

అర్జీ అందజేస్తున్న కార్పొరేటర్ సత్యబాబు

**ప్రజాశక్తి-విజయవాడ:** ప్రజల నుంచి స్వీకరిస్తున్న అర్జీల పరిష్కారానికి అధికారులు సత్వరమే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో భాగంగా సోమవారం స్థానిక కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ డిల్లీరావు, డిఆర్‌వో కె. మోహన్‌కుమార్‌లు ప్రజల నుండి 128 వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టరు డిల్లీరావు మాట్లాడుతూ ఆర్జీదారులు సుదూర ప్రాంతాల నుండి తమ సమస్య పరిష్కారం కోసం స్పందన కార్యక్రమానికి రావడం జరుగుతుందని వ్యయ ప్రయాసలకు ఓర్చి స్పందనకు వచ్చి తమ వినతులు సమర్పించుకుంటారని, ఆర్జీదారుడు మరోక సారి స్పందన కార్యక్రమానికి రాకుండా వారి సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ డిల్లీరావు అధికారులకు ఆదేశించారు. ప్రతి ఆర్జీని అధికారులు వ్యక్తిగత సమస్యగా భావించి పరిష్కార మార్గం చూపాలన్నారు. స్పందనలో వచ్చిన ఆర్జీ పరిష్కారానికి సంబంధిత మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడివోలు, తహాశీల్ధార్లతో వర్చువల్‌గా మాట్లాడి సమస్యను వారికి వివరించి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలి

నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించడంతో పాటు, రేషన్ డిపోల్లో కందిపప్పు, పామాయిల్, ఇతర నిత్యావసర సరులన్నీ పంపిణీ చేయాలని సిపిఎం పశ్చిమ సిటీ కమిటీ కార్యదర్శి బోయి సత్యబాబు కోరారు. ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావుకు సిపిఎం నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సత్యబాబు మాట్లాడుతూ నిత్యావసర సరుకుల ధరలు తగ్గించడంతో పాటు అన్ని రకాల సరుకులు చౌకడిపోల ద్వారా తెల్లకార్డుదారులకు పంపిణీ చేయాలని కోరారు. నాణ్యమైన బియ్యం, పంచదారతో పాటు టమాటా, పచ్చిమిర్చి, అల్లం రేషన్ డిపోల ద్వారా చౌకధరలకు ఇవ్వాలని కోరారు. రేషన్ డిపోల్లో గత రెండు నెలలుగా కందిపప్పు సరఫరా చేయకుండా నిలుపుదల చేయటం అన్యాయమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు జి ఆదిలక్ష్మి, కె సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## సింగ్‌నగర్లో రెండో ఫ్లైఓవర్ నిర్మించాలి : సిపిఎం

**ప్రజాశక్తి-విజయవాడ**

పెరిగిన ట్రాఫిక్ కారణంగా సింగ్‌నగర్ ఫ్లైఓవర్‌పై పలు ప్రమాదాలు నిత్యం జరుగుతూ ప్రాణాలు కోల్పోవాల్సి వస్తోందని తక్షణమే రెండవ ఫ్లైఓవర్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని సింగ్‌నగర్ రైల్వే ట్రాక్‌పై రెండవ ఫ్లైఓవర్‌ను నిర్మించడానికి చర్యలు తీసుకోవాలని సిపిఎం సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శివర్గ సభ్యులు కె దుర్గారావు కోరారు. నగరపాలక సంస్థ కమాండ్‌కంట్రోల్ రూమ్‌లో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో నగరమేయర్, కమిషనర్‌కు సిపిఎం ఆధ్వర్యంలో ఆపార్టీ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దుర్గారావు మాట్లాడుతూ...సింగ్‌నగర్ ఫ్లైవోర్‌పై పెరిగిన రద్దీకారణంగా నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని వీటి నివారణకు రెండవ ఫ్లైఓవర్‌ను నిర్మించడంతో పాటు వాంబేకాలనీ వైపు రైల్వే ట్రాక్ కింద 10 మీటర్లు వెడల్పు కల్గిన అండర్ పాస్ నిర్మాణానికి చర్యలు చేపట్టాలని కోరారు.రైల్వే ట్రాక్‌కు ఉత్తరం వైపున సింగ్‌నగర్, వాంబేకాలనీ, పాయకాపురం, ఎన్‌ఎస్‌సి బోస్ నగర్ (కండ్రిక), ప్రజాశక్తినగర్, రాధానగర్, ఉడాకాలనీ, జర్నలిస్టు కాలనీ, రాజీవ్‌నగర్, సుందరయ్యనగర్, డాక్టర్స్‌కాలనీ, విశాలాంధ్ర కాలనీ,శాంతినగర్, కొత్తరాజరాజేశ్వరీపేట, సన్‌సిటీ కాలనీ, భరత్‌మాత కాలనీ తదితర కాలనీలు నగరంలో విస్తరించాయని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో 35 వేల కుటుంబాలు, లక్షా 50 వేల మంది జనాభా నివశిస్తున్నారన్నారు. అంతేగాక విజయవాడ రూరల్ నున్న, పాతపాడు, మంగళాపురం, ముస్తాబాదు, ఆగిరిపల్లి, నూజివీడు వైపు నుంచి నిత్యం వేలాది వాహనాలు ఫ్లైఓవర్‌పై రాకపోకలు ఉంటాయన్నారు. పెరిగిన రద్దీతో ప్రమాదాలు చోటుచేసుకుంటూ ప్రాణాలు పోతున్నాయని, ఇటువంటి ఇబ్బందికర పరిస్థితుల్లో తక్షణమే రెండవ ఫ్లైఓవర్ నిర్మాణంతో పాటు వాంబేకాలనీ వద్ద సబ్‌వేను నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎస్‌కె పీరుసాహేబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ వేలానికి గోధుమలు, బియ్యం

### ఎఫ్‌సిఐ జిఎం చంద్రశేఖర్ జోషి

**ప్రజాశక్తి-విజయవాడ:** విజయవాడలోని ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ప్రాంతీయ కార్యాలయం పరిధిలో ఈనెల 5వ తేదీన 2వ ఈవేలం ద్వారా 6,400 టన్నుల గోధుమలను, 7 వేల టన్నుల బియ్యాన్ని అందుబాటులో ఉంచినట్లు ఎఫ్‌సిఐ జనరల్ మేనేజర్ చంద్రశేఖర్ జోషి ఒక ప్రకటనలో తెలిపారు. దేశవ్యాప్తంగా ఆటా, బియ్యం రిటైల్ ధరల్లో ద్రవ్యోల్బణ ధోరణిని స్థిరీకరించడానికి లేద నియంత్రించడానికి ఓపెన్ మార్కెట్ సేల్ స్కీమ్ (డొమెస్టిక్) ద్వారా బహిరంగ మార్కెట్లో గోధుమలు, బియ్యాన్ని తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో చేపట్టిన ఈ వేలంలో 12 మంది బిడ్డర్లు పాల్గొన్నారని తెలిపారు. ఇప్పటి వరకు 1200 టన్నుల గోధుమలు విక్రయించినట్లు తెలిపారు. ఇ-వేలం కోసం ఈనెల 12వ తేదీనాటికి 6400 టన్నుల గోధుమలు, 7 వేల టన్నుల బియ్యాన్ని ఒఎంఎస్‌ఎస్ (డి) కింద అందుబాటులో ఉంచుతామని తెలిపారు. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ప్రతి బుధవారం దేశవ్యాప్తంగా ఈ-వేలం ద్వారా వీటి విక్రయాలు కొనసాగుతాయని తెలిపారు. ఆసక్తి ఉన్న పిండి మిల్లర్లు, వ్యాపారులు, ఎంపానెల్డ్ బల్క్ కొనుగోలుదారులు, గోధుమలు-వరి ఉత్పత్తుల తయారీదారులు తదుపరి రిజిస్ట్రేషన్, ఈవేలంలో పాల్గొనేందుకు www.value-junction.in/fci ద్వారా సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

## ఉద్యోగ ఖాళీలపై శ్వేతపత్రం విడుదల చేయాలి : సిపిఐ

**ప్రజాశక్తి-వన్‌టౌన్:** రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగ ఖాళీలపై శ్వేత పత్రం విడుదల చేసి భర్తీ కోసం వెంటనే నోటిఫికేషన్ ఇవ్వాలని సిపిఐ విజయవాడ నగర కార్యదర్శి జి. కోటేశ్వరరావు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు లంకా గోవిందరాజులు డిమాండ్ చేశారు. సోమవారం గొల్లపాలెం గట్టు, అరుణ కాన్వెంట్ నందు ఏఐవైఎఫ్ 49, 50వ డివిజన్ మహాసభ జరిగింది. లంకే సాయి అధ్యక్షనత జరిగిన ఈ మహాసభలో జి కోటేశ్వరరావు, లంకా గోవిందరాజులు మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాల నుంచి డీఎస్సీ నోటిఫికేషన్ రాకపోవడంతో ఉపాధ్యాయ పోస్టులు భర్తీ కాలేదని ప్రభుత్వం వెంటనే మెగా డీఎస్సీ ద్వారా 50వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తాడి పైడయ్య, రామకృష్ణ, వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు, గాడి రాము తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతన కమిటీలను ఎన్నుకున్నారు.

## డిగ్రీ కళాశాల ఏర్పాటుకు వినతి

**ప్రజాశక్తి-వన్‌టౌన్:** పశ్చిమ నియోజకవర్గంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు నిమిత్తం కళాశాల సాధన కమిటీ గత పది రోజుల

నుంచి ప్రజల నుంచి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ నేపథ్యంలో అనేకమంది పెద్దలు, విద్యార్థులు, విశ్రాంత ఎంప్లాయిస్, వివిధ వర్గాల వారు పాల్గొని సంతకాలు చేశారు. ప్రజల వద్ద నుంచి సేకరించిన సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని సోమవారం స్పందన కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావుకు అందజేశారు. కలెక్టర్‌ను కలిసినవారిలో విశ్రాంత పోస్ట్‌మాస్టర్ కామేశ్వరరావు, బిఎస్‌ఎన్‌ఎల్ విశ్రాంత ఉద్యోగ నాయకులు మోజేష్, సామాజిక సేవా కార్యకర్త సూర్యనారాయణ పాల్గొన్నారు.

## కామన్ సివిల్ కోడ్‌ను వ్యతిరేకించాలి

**ప్రజాశక్తి-వన్‌టౌన్:** యుసిసి కామన్ సివిల్ కోడ్ నల్లచట్టాన్ని పార్లమెంట్‌లో వ్యతిరేకించాలని ఎంపీ కేసినేని నానికి పశ్చిమ నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకులు సోమవారం వినతి పత్రం అందజేశారు. బిజెపి ప్రభుత్వం తీసుకొస్తున్న కామన్ సివిల్ కోడ్ పరిషత్ లా భారతదేశంలో ఉన్న ప్రతి ఒక్కరి హక్కును కాలు రాసే ఈ నల్ల చట్టాన్ని, ప్రత్యేకంగా ముస్లిం షరియా హక్కులను, స్వేచ్ఛ స్వాతంత్రాన్ని హరించవేసే యూనిఫామ్ సివిల్ కోడ్‌ను పూర్తిగా వ్యతిరేకిస్తున్నట్లు మైనార్టీ నాయకులు ఎంపికి వివరించారు. సోమవారం విజయవాడ కేశినేని భవన్‌లో పార్లమెంట్ సభ్యులు కేశినేని శ్రీనివాస్ (నాని)ని కలిసి విజయవాడ పార్లమెంట్ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ కరీముల్లా ఆధ్వర్యంలో సివిల్ కోడ్ నల్ల చట్టాన్ని వ్యతిరేకించాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ కరీముల్లా, షేక్ హజ్రత్, తాజుద్దీన్, రియాజ్, 54వ డివిజన్ ఇన్‌చార్జ్ సయ్యద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే ఎన్నికల్లో వైసిపికి బుద్ధి చెప్పాలి : టిడిపి

**ప్రజాశక్తి-జగ్గయ్యపేట:** భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఆదివారం రాత్రి మండలంలోని మల్కాపురం గ్రామంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు మరియు గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీరాం రాజగోపాల్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహానాడు వేదికగా ప్రవేశపెట్టిన మేనిఫెస్టో లోని పథకాల కరపత్రాలన ఇంటింటికీ తిరిగి ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా రాజగోపాల్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాలకు ఎటువంటి నిబంధనలు వివక్షతకు తావు లేకుండా ఆరు సంక్షేమ పథకాలతో ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తున్న చంద్రన్న హామీల పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని, భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాలను పెద్ద ఎత్తున ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ప్రతి నాయకుడుపై ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళ్యాణం భాస్కరరావు, అత్తులూరి కృష్ణ, గుత్తా సురేష్, నూకపోగు సురేష్, బట్టు వెంకయ్య, అంబోజి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బంగారం చోరీ

**ప్రజాశక్తి-వత్సవాయి:** గుర్తుతెలియని వ్యక్తులు ఇంట్లోకి చొరబడి బంగారం ఎత్తుకెళ్లిన సంఘటన మండలంలోని కన్నెవీడు గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన చిన్న రామచంద్రరావు ఇంట్లోకి సోమవారం తెల్లవారుజామున గుర్తుతెలియని వ్యక్తులు ఇంట్లోకి ప్రవేశించి మొత్తం 43 గ్రాముల బంగారాన్ని ఎత్తుకెళ్లారు. దీని విలువ సుమారు మూడు లక్షల రూపాయలు ఉంటుందని అంచనా వేస్తున్నారు. వత్సవాయి ఎస్ఐ అభిమన్యు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## చెరువులను తలపిస్తున్న రహదారులు

**ప్రజాశక్తి-నందిగామ:** చిన్నపాటి వర్షానికే నందిగామ పట్టణంలో అంతర్గత రహదారులు చెరువులను తలపిస్తున్నాయి. నందిగామ 16వ వార్డులో రెండు వేలకుపైగా జనాభా ఉన్నారు. ఈ వార్డులో అనేక రహదారులు బురదమయమై నడవడానికి కూడా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. డ్రైనేజీలు లేకపోవడంతో మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తుంది. ఉన్న డ్రైనేజీల్లో పూడికలు సక్రమంగా తీయకపోవడం వల్ల చిన్నపాటి వర్షానికి కాలువలు పొంగి రోడ్లపై నీరు ప్రహహిస్తోంది. జానకిరామయ్య కాలనీ, దుర్గా నగర్ ఏరియాలో ఉన్న పల్లపు ప్రాంతాలు వర్షపు నీటి వల్ల వాహనాలు బురదలో కూరుకుపోతున్నాయి. మున్సిపల్

అధికారులకు ప్రజలు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోవడంలేదని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మురుగునీరు పారుదలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## రెండు భాషల్లోనూ విద్యాబోధన

**ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం:** దాములూరులోని పాఠశాలలో ఇంగ్లీషు, ఉర్థూ భాషలో విద్యాబోధన అభ్యసించవచ్చని మండల విద్యాశాఖ అధికారి సిహెచ్.పుష్పలత ఓ ప్రకటనలో తెలిపారు. ఇంగ్లీష్ చెప్పడానికి ముగ్గురు ఉపాధ్యాయులను, ఉర్థూ బోధన కోసం ఇద్దరు ఉపాధ్యాయుల్ని ప్రభుత్వం కేటాయించినట్లు తెలిపారు. పాఠశాలలో భాషా బోధనపై వస్తున్న ప్రచారాల్ని నమ్మి విద్యార్థులు గందరగోళానికి గురికావద్దని పేర్కొన్నారు.

# చేనేత వృత్తిదారులపై దాడి హేయం

**ప్రజాశక్తి-వన్‌టౌన్:** చేనేత వృత్తిదారులపై దాడి హేయమని బిసి ఇంటర్నేషనల్ వెల్‌ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్.వి. రావు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం కె.ఎల్ రావు నగర్‌లోని బిసి ఇంటర్నేషనల్ వెల్‌ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎన్.వి. రావు మాట్లాడుతూ ధర్మవరం చీరల వ్యాపారుల అనేక కష్టాలు ఓడ్చి చేనేత కార్మికులతో తయారు చేయించిన వస్త్రాలను విజయవాడ, గుంటూరులో ప్రముఖ వస్త్ర దుకాణాలకు అందించి, డబ్బులు అడిగితే వారిపై వ్యాపారులు దాడికి పాల్పడటం అమానుషమన్నారు. పైగా ఇటీవల ధర్మవరంకు చెందిన చీరలు తయారుచేసే వారిపై దుకాణదారులు దాడికి పాల్పడి, వస్త్రాలను ఊడదీయించి చిత్రహింసలకు గురిచేసిన ఘటన చాలా దారుణమన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం గాకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అనేకమంది వస్త్ర షోరూమ్‌లను నిర్వహిస్తున్న వారు చేనేత వస్త్రాలు తయారీదారుల నుండి పట్టుచీరలు అరువు

మాట్లాడుతున్న ఎన్.వి.రావు

తీసుకుని బకాయిలను తీర్చకుండా ఇబ్బందులకు గురిచేయటం మానుకోవాలన్నారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి నమ్మి అప్పారావు, కోశాధికారి అవ్వారు బుల్లబ్బాయి, సంయుక్త కారర్యదర్శి బిఎస్‌కె పట్నాయక్, కార్యవర్గ సభ్యులు వేముల వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# 17న చలో విజయవాడను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-గన్నవరం : ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల న్యాయ బద్ధమైన డిమాండ్ల సాధన కోసం ఈ నెల 17న చేపట్టిన చలో విజయవాడను జయప్రదం చేయాలని ఆ అసోసియేషన్ జిల్లా నాయకులు కొండపల్లి బాలాజీ, జి. కృష్ణవేణి పిలుపునిచ్చారు. స్థానిక కృష్ణాజిల్లా సహకార బ్యాంక్ అవరణలో సోమవారం ఆంధ్రప్రదేశ్ పిఎసిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్వర్యంలో "చలో విజయవాడ" పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ జిల్లా నాయకులు మాట్లాడుతూ... రైతులు మాత్రమే ఓటు దారులుగా ఉన్న పీఏసీఎస్ ల్లో 50% వాటాలను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించాలనే చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జి.ఓ నెం. 36 మరియు 90ల ప్రకారం వేతనాలను అమలు చేయాలి. 1-4-2016 నుండి మొనటరీ బెనిఫిట్స్ చెల్లించాలి మరియు రిటైర్మెంట్ బెనిఫిట్స్ గ్రాడ్యుటీని గ్రాడ్యుటీ చట్ట ప్రకారం అమలు చేయాలన్నారు. రాష్ట్ర సహకార బ్యాంక్, జిల్లా సహకార బ్యాంకులు కలిసి డిస్ట్రిక్ట్ లెవెల్ సపోర్ట్ ఫండ్ ఏర్పాటు చేయాలనీ, జి.ఓ నెం 36లో ఉదాహరించిన డీ. ఏ పద్ధతిని మాత్రమే అనుసరించి అప్కాబ్ మార్గదర్శకాల్లో ఇచ్చిన 24.90శాతంను వెంటనే సవరించాలన్నారు. ఏప్రియల్ 1. 2009 నాటికి వేతన సవరణ చేయవల్సి ఉందని, ఈ సవరణ ఇంత వరకు జరగలేదు. సవరణ జరిపి జీతాలు చెల్లించాలన్నారు. జి.ఓ నెం 36లో పేర్కొన్న దాని ప్రకారం ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా 62 సంవత్సరాలకు పదవి విరమణ వయస్సు పెంచాలన్నారు. ఉద్యోగుల జీతాలకు ఆడిట్ డ్యూ నందు పెట్టడం రద్దు చేయాలన్నారు. సహకార సంఘాల్లో ఉన్న ఖాళీలను తక్షణం భర్తీ చేయాలి మరియు 01-03-2019 తరువాత సహకార సంఘాలలో పనిచేయుచున్న సిబ్బందిని రెగ్యులర్ చేయాలన్నారు. ఈ డిమాండ్ల సాధన కోసం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ ఉద్యోగుల ఐక్య వేదిక అధ్వర్యంలో ఈ నెల 17వ తేదీ ఉదయం 10 గంటలకు విజయవాడలోని అలంకార్ ధర్నా చౌక్ వద్ద జరిగే నిరసన కార్యక్రమానికి సహకార సంఘాల ఉద్యోగులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.

పోస్టరు విడుదల చేస్తున్న దృశ్యం

## పోటాపోటీగా ప్రచారాలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ మండలంలో జనసేన పార్టీలోని విభేదాలు బహిరంగంగా బయట పడుతున్నాయి. ఆ పార్టీకి సంబంధించిన మండల పార్టీ అధ్యక్షుడు గుడివాడ శేషుబాబు మరికొందరు యువకుల తో కలసి గత పది రోజుల నుండి జనం కోసం జనసేన కార్యక్రమం నిర్వహిస్తుండగా... పట్టణ పార్టీ అధ్యక్షుడు రాజనాల వీరబాబు మరికొందరు సీనియర్ పార్టీ నాయకులతో కలిసి అవనిగడ్డ పట్టణంలో జనం కోసం జనసేన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. దీనితో ఆ పార్టీ కార్యకర్తల్లో అభిమానుల్లో తీవ్ర గందరగోళం ఏర్పడింది. తాజాగా సోమవారం శేషుబాబు అధ్వర్యంలో పంచాయతీ పరిధిలోని సీతా లంక గ్రామంలో ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ ఈసారి పవన్ కళ్యాణ్ ను జనసేన ను ఆదరించాలని కరపత్రాలు పంపిణీ చేసి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి గాజుల శంకర్రావు, మునిపల్లి శ్రీలక్ష్మి, తుంగల నరేష్, రేపల్లె రోహిత్ నాయుడు, గౌస్, కాటమబోగాది రాజ్యలక్ష్మి లతోపాటు పెద్ద సంఖ్యలో జనసేన కార్యకర్తలు అభిమానులు మహిళలు పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణ పార్టీ అధ్యక్షుడు రాజనాల వీరబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పట్టణంలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు మతి వెంకటేశ్వరరావు చెన్నగిరి సత్యనారాయణ పాదర్ల లో లక్ష్మ నాయుడు తదితరులు పాల్గొన్నారు

## తాడిగడప మున్సిపల్ వర్కర్ల సమ్మె వాయిదా

● కమిషనర్‌తో యూనియన్ నేతల చర్చలు సఫలం

పెనమలూరు : వైయస్సార్ తాడిగడప మున్సిపల్ వర్కర్ల సమ్మె వాయిదా పడింది. కమిషనర్‌తో యూనియన్ నేతలు సోమవారం జరిపిన చర్చలు ఫలించాయి. కార్మికుల సమస్యలపై వైయస్సార్ తాడిగడప కమిషనర్ ప్రకాష్ రావుతో సిఐటియు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నేతలు చర్చించారు. ముందుగా గత నెల 17వ తేదీన సమ్మె నోటీసు ఇచ్చిన సంగతి తెలిసిందే. దీంతో కార్మికులకు పెండింగ్‌లో ఉన్న ఐదు నెలల హెల్త్ అలవెన్స్‌ను ఇచ్చారు. అలాగే పనిచేసే పనిముట్లు ఇచ్చారు. కార్మికుల వద్ద నుండి ఈఎస్ఐ కార్డు కోసం కుటుంబాల వివరాలు తీసుకున్నారు. ఇప్పటికే కార్మికుల పేరుపై పిఎఫ్ కట్టారు. ఇంకా మిగిలి ఉన్న డిమాండ్లను ఈనెలాఖరుకల్లా పరిష్కరిస్తామని, అలాగే రిటైరైన కార్మికుల కుటుంబాల నుండి ఒకరికి ఉద్యోగం ఇవ్వాల్సిన విషయాన్ని స్థానిక ఎంఎల్ఎతో చర్చించి పరిష్కారానికి ప్రయత్నిస్తామని, 60 ఏళ్ల వారికి పాత జీతానికి పనిచేస్తున్న కార్మికులకు ఇవ్వాల్సిన జీతాలు ఇస్తామని, బట్టలు, చెప్పులు, సబ్బులు, కొబ్బరి నూనె, కార్మికులకు మున్సిపల్ గుర్తింపు కార్డులను ఈనెలాఖరుకల్లా ఇస్తామని కమిషనర్ హామీ ఇచ్చినట్లు సిఐటియు నేతలు తెలిపారు. ఈ నేపథ్యంలో సమ్మెను తాత్కాలంగా వాయిదా వేసినట్లు తెలిపారు. సమస్యలు పరిష్కారంకానిపక్షంలో ఆగస్టులో సమ్మెకు సిద్ధంగానే ఉన్నామని తెలిపారు. కార్మికులు, సిఐటియు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ తరపున కమిషనర్ ప్రకాష్‌రావుకు ధన్యవాదాలు తెలిపారు. కమిషనర్‌ను కలిసిన వారిలో తాడిగడప మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) గౌరవాధ్యక్షులు ఉప్పాడ త్రిమూర్తులు, సిఐటియు పెనమలూరు మండల ఉపాధ్యక్షులు ఎస్‌కె.మస్తాన్‌వలి, యూనియన్ నాయకులు సొప్పవరపు రత్నకరుణ, ఎం.పద్మ తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మ దహనం

ప్రజాశక్తి-పెడన : జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ వాలంటీర్లపై చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ పెడన పట్టణంలో వాలంటీర్లు ఆందోళన కార్యక్రమం చేపట్టారు . పెడన మున్సిపల్ కార్యాలయం ముందు వాలంటీర్లు అందరూ సామూహికంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. వర్ధిల్లాలి వాలంటీర్ల ఐక్యత.. జై జగన్... నశించాలి జనసేన పార్టీ... పవన్ కళ్యాణ్ భేషరతుగా క్షమాపణ చెప్పాలి.. అనే నినాదాలతో బస్టాండ్ సెంటర్ మార్మోగింది.

# స్పందన అర్జీలను సకాలంలో పరిష్కరించాలి : జెసి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : స్పందన అర్జీల పట్ల ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం నగరంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంయుక్త కలెక్టర్ డిఆర్ఓ ఎం వెంకటేశ్వర్లు, ఆర్డిఓ ఐ కిషోర్ లతో కలిసి స్పందన కార్యక్రమం నిర్వహించి పలు ప్రాంతాల ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ అర్జీదారుల సమస్యలను ఎంతో ఓపికగా ఆలకించారు. సంబంధిత అధికారులను పిలిపించి అర్జీల పరిష్కారంపై సత్వరమే చర్యలు తీసుకోవాలని సూచించారు.

**వసతి కల్పించాలని విద్యార్థుల వినతి**

గన్నవరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు హరీష్ తదితరులు మాట్లాడుతూ తాము గన్నవరంలోని బీసీ వసతి గృహంలో ప్రస్తుతం ఉంటున్నామని ఆ వసతి గృహం శిథిలావస్థలో ఉన్నందున తక్షణమే ఖాళీ చేయాలని చెప్పారన్నారు. తమలాంటి పేదరికంలో ఉన్న కుటుంబాలు ప్రైవేటు వసతి గృహల్లో ఉండాలంటే చాలా కష్టమని తమకు ప్రత్యామ్నాయంగా వసతి కల్పించాలని విజ్ఞప్తి చేస్తూ వినతి పత్రం అందజేశారు.

**అక్రమ చెరువుల తవ్వకాలను అడ్డుకోండి : రైతులు**

గుడివాడ మండలం మోటూరు గ్రామ రైతులు కే నాగరాజు తదితరులు మాట్లాడుతూ రీ సర్వే నంబరు 320/1లోని బుక్కావారి చెరువు ఆనుకుని ఉన్న పంచాయతీకి సంబంధించిన భూమిని కొందరు ఆక్రమించి ఎలాంటి అనుమతులు లేకుండా చెరువును త్వవ్వి అక్రమంగా మట్టి అమ్ముకుంటున్నారని పక్క పొలాల రైతులమైన తాము స్థానిక తహసిల్దారు, పోలీస్ స్టేషన్ వద్దకు వెళ్లిన ఫిర్యాదులు తీసుకోకుండా తమను ఇబ్బంది పెడుతున్నారన్నారు. ఆక్రమించిన చెరువు పైన ఉప్పునీరు బోరు వేసి చెరువులో నీరు పట్టి రొయ్యల సాగు చేసేందుకు సిద్ధమయ్యారని దీంతో పక్కనున్న 70 ఎకరాల రైతుల భూములు చవుడుగా మారి పంటలు పండే అవకాశం లేకుండా పోతుందని ప్రజలు త్రాగే మంచినీళ్లమురికినీరుగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేస్తూ అర్జీని అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో వి. జ్యోతిబసు, డిపిఓ నాగేశ్వర్ నాయక్, డీఎస్ఓ పార్వతి, ముడా విసి రాజ్యాలక్ష్మి, డిఎంహెచ్ఓ డాక్టర్ గీతా బాయి, డిఈఓ తాహెరా సుల్తానా, జిల్లా ఉద్యాన అధికారి జె .జ్యోతి, జిల్లా ఎంపిపి అధికారి విజయలక్ష్మి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పద్మావతి, జిల్లా ఆర్ అండ్ బి అధికారి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ చంద్రయ్య, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న అధికారులు

## జాతీయ అవార్డు - 2023 కోసం దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : 2023-అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని సామాజిక న్యాయం సాధికారత మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వము వారు జాతీయ అవార్డు కొరకు ధరఖాస్తులు కోరుతున్నట్లు విభిన్న ప్రతిభా వంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు వి. కామ రాజు తెలిపారు. కావున వికలాంగుల పునరావాసం, స్వయం ఉపాధి, ఉద్యోగం, ఉద్యోగ కల్పన, సాంకేతికత, క్రీడలు, అవరోధ రహిత వాతావరణం, అత్యుత్తమ సజనాత్మకత కలిగిన విభిన్న ప్రతిభావంతులైన వయోజనులు, ఉత్తమ సజనాత్మకత కలిగిన విభిన్న ప్రతిభావంతులైన చిన్నారులు, మొదలగు వివిధ రంగాలలో కృషిచేసిన అత్యంత ప్రతిభ కనపరచిన విభిన్న ప్రతిభావంతులు మరియు స్వచ్ఛంద సంస్థల వారు విభిన్న ప్రతిభావంతులు www.disa bilityaffairs. gov.in వైబ్సైట్ ద్వారా జూలై 31 లోపు మీ నామినేషన్స్ను ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకోవాలన్నారు.

## స్విమ్మింగ్‌లో సెయింట్ జాన్స్ విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి-గన్నవరం : ప్రతిరోజూ పుస్తకాలతో కుస్తీపడే విద్యార్థులకు క్రీడా పోటీలు ఎంతో మానసిక ఉత్తేజం, ఉల్లాసం కలిగి స్తుందని, అందుకే విద్యతో పాటు క్రీడలకు కూడా ప్రాముఖ్యత ఇవ్వాలని అప్పుడే విద్యార్థులు సర్వ తోముఖాభివృద్ధి సాధ్యమని స్థానిక వి. యస్. సెయింట్ జాన్స్ పాఠశాల ప్రిన్సిపాల్ రెవ. బ్రదర్. సంతోష్ కుమార్ వెల్లడించారు. పాఠశాల విద్యార్థి పి. రామచంద్రరావు పల్నాడు జిల్లా ఆక్వటిక్ అసోసియేషన్ వారు నిర్వహించిన రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటీలో బాలుర విభాగం సబ్ జూనియర్ కేటగిరీలో 100 మీటర్ల ప్రథమ స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ సాధించారని , 50మీ. విభాగంలో ద్వితీయ స్థానంలో నిలిచి సిల్వర్ మెడల్ కైవసం చేసుకున్న విద్యార్థుల అభినందన కార్యక్రమం సోమ వారం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. చదువుతోపాటు క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా పాఠశాల సీనియర్ బ్రదర్ రెవ. జిమ్మీ కురియోకోస్, రెవ. బ్రదర్. భల్లా జోసఫ్ , రెవ. బ్రదర్. జయబాలన్ మరియు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## పోలీస్ స్టేషన్ నిర్మాణానికి వితరణ

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ (గన్నవరం) : హనుమాన్ జంక్షన్ పోలీస్ సర్కిల్ కార్యాలయ శాశ్వత భవన నిర్మాణానికి దీపక్ నెక్స్ జెన్ ఎండీ అడుసుమిల్లి సుబ్రమణ్యం.. ఎమ్మెల్యే వల్లభనేని వంశీ చేతుల మీదుగా సీఐ నవీన్ నరసింహమూర్తికి, నిర్మాణ కమిటీకు పది లక్షల రూపాయల చెక్కు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా వంశీ మాట్లాడుతూ ప్రభుత్వం తోపాటు దాతలు సహకరిస్తే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా జరుగుతాయని చెప్పారు. దాతకు అభినందనలు తెలిపారు.

## ఉచిత కంటి పరీక్షలు

పెనమలూరు : పెనమలూరు నియోజకవర్గం కంకిపాడు మండలం ఉప్పులూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఈడుపుగల్లులో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డాక్టర్ వైయస్సార్ కంటి వెలుగు ఫేస్ త్రీ లో భాగంగా 60 సంవత్సరాలు దాటిన అవ్వతాతలు అందరికీ ఉచితంగా కంటి పరీక్షలు చేశారు. అలాగే అవసరమైన వారికి కళ్లద్దాలు మరియు మందులు ఉచితంగా ఇచ్చామని, శుక్లాల ముదిరిన వారికి ఆపరేషన్ల నిమిత్తం ఆసుపత్రికి రిఫర్ చేశామని ఆప్తాల్మిక్ ఆఫీసర్ వివి రాజేష్ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డూస్సీ, ఏఎన్ఎం అనిత, ఆశాలు ఐ ఎస్ బి ఎన్ కుమారి, దుర్గమ్మ, స్వరూప, స్వర్ణ, బి.స్వరూప పాల్గొన్నారు.

# స్వరాజ్య మైదానం పరిసరాలను సుందరీకరించండి : కమిషనర్

ఎక్సెల్ ప్లాంట్ వద్ద పరిశీలిస్తున్న కమిషనర్

**ప్రజాశక్తి-విజయవాడ**

నగరంలోని స్వరాజ్య మైదానం చుట్టూ ఉన్న ప్రదేశాలను, ఫూట్ పాత్‌లను, డివైడర్లను మరింత అందంగా తీర్చిదిద్దాలని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. స్వరాజ్య మైదానంలో జరుగుతున్న అంబేద్కర్ స్మృతివనం పనులను సోమవారం ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అంబేద్కర్ స్మృతివనం ఆవరణలో నిల్వ ఉన్న వర్షపు నీటిని డ్రైన్లకు మళ్లించాలని ఆదేశించారు. నిర్ణీత గడువులోగా స్మృతివనం పనులు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సిటీ ప్లానర్ (ప్లానింగ్) జుబిన్ శిరన్ రాయ్, ఇఇ ఏ.ఎస్.ఎన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటోనగర్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్, ఎక్సెల్ ప్లాంట్ల సందర్శన

నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సోమవారం ఆటోనగర్‌లోని 6వ రోడ్డులో గల డంపింగ్ యార్డ్‌ను పరిశీలించారు. ప్లాంట్ ట్రాన్స్ ఫర్‌స్టేషన్లో చెత్త వాహనాలను వేయింగ్ మిషన్ బ్రిడ్జి పనితీరుపై పలు సూచనలు చేశారు. ఖాళీ స్థలాల్లో వర్షం నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. అనంతరం అభివద్ధి పనులు జరుగుతున్న సింగ్‌నగర్ ఎక్సెల్ ప్లాంట్‌ను ఆయన పరిశీలించారు. పెండింగ్ పనుల వివరాలు అడిగితెలుసుకొని అధికారులకు పలు సూచనలు చేశారు. ఇన్ఫర్మేషన్ పార్కు పనులు త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. అలాగే కృష్ణలంక జాతీయ రహదారి పక్కన గల అంబేద్కర్ పార్కు పనులను పరిశీలించారు. ఈ పర్యటనలో ఇఇలు ఏ.ఎస్.ఎన్ ప్రసాద్, సత్యనారాయణ, ఎడిహెచ్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సంతప్తికర పరిష్కారాలను అందించండి

**ప్రజాశక్తి-విజయవాడ :** స్పందన కార్యక్రమంలో అందుకున్న విజ్ఞప్తులకు సంతప్తికర పరిష్కారాలు అందించాలని, సమస్యలు పునరావతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సూచించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన స్పందన వేదికలో వారు పాల్గొని వివిధ సమస్యలపై వచ్చిన 20 ఫిర్యాదులను పరిశీలించారు. సంబంధిత విభాగం అధికారులకు తెలియజేసి సూచించిన గడువులోపు నాణ్యమైన పరిష్కారం అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ యం.ప్రభాకర రావు, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా.పి.రత్నావళి, సిటీ ప్లానర్ జి.వి.జి.ఎస్.వి ప్రసాద్, డిప్యూటీ కమిషనర్ (రెవిన్యూ) డి.వెంకటలక్ష్మి, ఏ.డి.హెచ్ శ్రీనివాసు, ఎస్టేట్ ఆఫీసర్ ఓ.శ్రీనివాస్, బయోలజిస్ట్ డి.సూర్యకుమార్, మేనేజర్ బి.శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు. సర్కిల్ కార్యాలయాల్లో జరిగిన స్పందనలో జోనల్ కమిషనర్లు అర్జీలను స్వీకరించారు.

## నిత్యావసరాల ధరలు తగ్గించాలి : సిపిఎం

**ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు:** నిత్యావసర సరుకుల ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ స్థానిక సత్రం సెంటర్లో సోమవారం సిపిఎం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ కూరగాయల ధరలు

ఆకాశానంటుతున్నాయని, సామాన్యులు బతకడం కష్టంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేవారు. గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలు విపరీతంగా పెంచి ప్రజలపై అధిక భారాలు మోపారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పథకాల పేరుతో ఒక చేత్తో ఇచ్చి ఇంకో చేత్తో లాక్కుంటున్నాయని విమర్శించారు. వ్యవసాయం, విద్య, వైద్యం కార్పొరేట్ల చేతుల్లోకి వెళ్లడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వల్లభదాసు గురవయ్య, సిఐటియు మండల కార్యదర్శి దారా నాగేశ్వరరావు, ఒంటిపోలు అంకులు, ఎస్.కె రహీం, కర్ల శీను తదితరులు పాల్గొన్నారు.

## తోటమూలలో రక్షణనిధి పర్యటన

**ప్రజాశక్తి-గంపలగూడెం:** మండలంలోని తోటమూలలో సోమవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం ముగింపు కార్యక్రమంలో తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తోటమూలలో వంతెన నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. పేద బలహీన బడుగు వర్గాలకు తమ ప్రభుత్వం పెద్దపీట వేసిందని తెలిపారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుంటే టిడిపి నాయకులు ఓర్వలేకపోతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శ్రీలక్ష్మి, జడ్పిటిసి కె.శామ్యూల్, నాయకులు చావా వెంకటేశ్వరరావు, కావూరు వినయ్‌కుమార్, చెరుకు నరసారెడ్డి, జి.చెన్నకేశవరెడ్డి పాల్గొన్నారు.

## శ్మశానానికి స్థలం కేటాయించాలని వినతి

**ప్రజాశక్తి-గంపలగూడెం:** శ్మశానవాటికకు స్థలం కేటాయించాలని సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన స్పందనలో

పలువురు వినతిపత్రం అందజేశారు. మండలంలోని అమ్మిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన పలువురు పెద్దలు సిపిఎం నాయకులు మద్దిరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో అధికారులకు అర్జీ అందజేశారు. రెండు వేలకు పైగా జనాభా ఉన్న గ్రామంలో శ్మశానం లేక ఇబ్బందులు పడుతున్నట్లు వారు తెలిపారు.

## డ్రైనేజీ పనులు ప్రారంభం

**ప్రజాశక్తి-మైలవరం:** మండలంలోని పొందుగల పంచాయతీ బీసీ కాలనీలో డ్రైనేజీ పనులను ఎంపీపీ ఇస్లావతు ప్రసన్నరాణి సోమవారం సర్పంచ్ గుగులోతు కోటమ్మ, వైసీపీ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ కాలనిలో డ్రైనేజీలు లేకపోవడంతో మురుగునీరు

ఎక్కడికక్కడ నిలిచి ఉండేది. ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, వైసీపీ నాయకులు సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే చొరవతో ఎట్టకేలకు డ్రైనేజీ నిర్మాణానికి రూ.6.5 లక్షలు మండల పరిషత్ నుండి నిధులు మంజూరయ్యాయి. ఈ నిధులతో బీసీ ఏరియాలో డ్రైనేజీ సమస్యకు పరిష్కారం లభించింది. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కోడె శ్రీనివాసరావు,మాజీ సర్పంచ్ బి.రాజా,డి. చలపతిరావు,పార్టీ ప్రెసిడెంట్ అచ్చెయ్య, సుబ్బారావు, స్వామి, రాంబాబు, పొందుగల శ్రీను, పంచాయతీ కార్యదర్శి ఎండి రఫీ తదితరులు పాల్గొన్నారు.

## నేడు జగ్గయ్యపేటకు మంత్రి రజిని రాక

**ప్రజాశక్తి-జగ్గయ్యపేట:** జగ్గయ్యపేట పట్టణానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడుదల రజిని మంగళవారం రానున్నట్లు ఎమ్మెల్యే సామినేని ఉదయభాను తెలిపారు. సోమవారం తొర్రగుంటపాలెంలో వైఎస్ఆర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఆయన పరిశీలించారు. మంత్రి రాక సందర్భంగా మంగళవారం ఉదయం తొమ్మిది గంటలకు వైసిపి కార్యాలయం నుండి ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బలుసుపాడు రోడ్డులోని వైఎస్ఆర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, స్థానిక ప్రభుత్వ హాస్పటల్‌లో మూడు కోట్ల రూపాయలతో నిర్మించిన అదనపు భవనాన్ని మంత్రి ప్రారంభిస్తారని తెలిపారు.

## కంచికచర్లలో భారీ వర్షం

**ప్రజాశక్తి-కంచికచర్ల:** కంచికచర్ల ప్రాంతాల్లో ఆదివారం రాత్రి భారీ వర్షం కురిసింది. సుమారు 66.0 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. ఆదివారం రాత్రి నుండి సోమవారం తెల్లవారుజాము వరకు పలు దఫాలుగా జల్లులు కురిసింది. ఈ ఏడాదికి ఇదే పెద్ద వర్షమని రైతులు అంటున్నారు. కంచికచర్ల, వీరులపాడు మండలాల్లో సాగు చేసిన పెసర, మినుము, మొక్కజొన్న, నువ్వు, పంటలకు వర్షం జీవం పోసినట్లైందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పంట విత్తనాలు సైతం మొలకెత్తాయి. భారీ వర్షం కురవటంతో పత్థి పొలాల్లో మొలకెత్తని విత్తనాల స్థానంలో పడి విత్తనాలు వేయటానికి రైతులు సిద్ధమయ్యారు. పక్షం రోజుల పాటు వర్షం

లేకపోవటంతో మెట్ట పొలాలు బెట్టకు వచ్చాయి. ఆదివారం రాత్రి నుండి సోమవారం తెల్లవారుజాము వరకు వర్షం కురవటంతో సోమవారం పగలు పొలాలు పచ్చగా కనబడుతున్నాయి. పల్లపు పొలాల్లో నీరు నిలిచాయి. భారీ వర్షానికి కంచికచర్ల లో జుజ్జూరు రోడ్డు పై వరద నీరు ప్రవహించింది. గుంటల్లో వర్షం నీరు నిల్వ చేరి వాహనాలు రాకపోకలకు ఇబ్బంది కలిగింది.

## రేపు జాబ్‌మేళా

**ప్రజాశక్తి-విజయవాడఅర్బన్:** నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో జిల్లా ఉపాధి కార్యాలయం నందు ఈనెల 12వ తేదీన జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి డి. విక్టర్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని ప్రభుత్వ ఐటిఐ కళాశాల ఆవరణలోని ఉపాధి కార్యాలయంలో ఈజాబ్‌మేళా జరుగుతుందన్నారు. ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థకు సంబంధించి డెవలప్‌మెంట్ మేనేజర్స్, ఏజెన్సీ మేనేజర్స్‌కు సంంధించి డిగ్రీ, పిజి విద్యార్హత కలిగిన 25 నుండి 45 సంవత్సరాలలోపు వయసు గల వారు హాజరుకావచ్చని తెలిపారు. అలాగే ధృవంత్ సొల్యూషన్స్ ప్రయివేట్ లిలమిటెడ్ సంస్థకు సంబంధించి టెలి మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్‌కు సంబందించి ఇంటర్ ఆపైన విద్యార్హత కలిగిన 18 నుంఇ 28 సంవత్సరాలలోపు వయసు గల అభ్యర్థులు హాజరుకావచ్చని తెలిపారు. వరుణ్ మోటార్స్‌కు సంబంధించి సేల్స్ అడ్వైజర్స్, సర్వీస్ అడ్వైజర్స్, అసిస్టెంట్ టెక్నీషియన్, పెయింటర్, ఎవాల్యుయేటర్, క్యాషియర్, అకౌంటెంట్, ఆడిట్ ఎగ్జిక్యూటివ్ పోస్టులకు సంబంధించి పదవ తరగతి ఆపైన విద్యార్హత కలిగిన అభ్యర్థులు హాజరుకావచ్చని తెలియచేశారు. సుధీర్ టింబర్స్ సంస్థకు సంబంధించి మల్టిపుల్ జాబ్ రోల్స్ ఉద్యోగానికి ఐటిఐ ఎలక్ట్రీషియన్, సివిల్, అభ్యర్థులతో పాటు, డిగ్రీ, ఎంబిఎ విద్యార్హత కలిగిన అభ్యర్థులు హాజరుకావచ్చని తెలిపారు.సిఎంఆర్ జ్యూవెల్లర్స్‌కు సంబంధించి మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ పోస్టులకు సంబంధించి పదవ తరగతి విద్యార్హత కలిగిన వారు జాబ్‌మేళా నందు హాజరై ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని తెలిపారు. ఆసక్తి, విద్యార్హత కలిగిన అభ్యర్థులు తమ ఒరిజనల్ సర్టిఫికెట్లు, బయోడేటాతో పాటు జిరాక్స్ కాపీలు, అడ్రస్ ప్రూఫ్, ఆధార్ కార్డు కాపీలతో బుధవారం ఉదయం 10 గంటలకు జిల్లా ఉపాధి కార్యాలయం నందు హాజరుకావాలన్నారు. ఇంటర్వ్యూకు హాజరయ్యే అభ్యర్థులకు ఎటువంటి టిఎ, డిఎ ఇవ్వబడదని తెలిపారు.

## 83 మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్

**ప్రజాశక్తి-మైలవరం:** స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో నార్త్ సౌత్ ఫౌండేషన్ స్కాలర్‌షిప్‌ల చెక్కుల పంపిణీ కార్యక్రమం సోమవారం జరిగింది. మొత్తం 83 మంది విద్యార్థులకు 20.75 లక్షల రూపాయల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ద్వారకా తిరుమల దేవస్థానం అనువంశిక ధర్మకర్త ఎస్.వి.ఎన్ నివతరావు, నార్త్ సౌత్ ఫౌండేషన్-ఇండియా మేనేజింగ్ ట్రస్టీ చార్టెడ్ అకౌంటెంట్ జె.ఎస్.ఆర్.ప్రసాద్, ఆంధ్ర హాస్పిటల్స్ డైరెక్టర్ కామినేని అచ్యుతబాబు, లయన్స్ ఎడ్యుకేషనల్ స్కాలర్షిప్స్- డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ లయన్ సూరపనేని వెంకటరత్నం, కళాశాల ప్రెసిడెంట్ జి.శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.హరినాధరెడ్డి, డీన్ ఎం.శ్రీనివాసరావు, రెడ్ క్రాస్ సొసైటీ సెక్రటరీ అండ్ ట్రెజరర్ గూడూరు నాగిరెడ్డి పాల్గొన్నారు.

## వైసిపికి రోజులు దగ్గరపడ్డాయి : ఉమా

**ప్రజాశక్తి-నందిగామ:** నందిగామ ప్రాంతంలోని పలు గ్రామాలకు భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో బస్సు యాత్రను సోమవారం మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ప్రారంభించారు. తొలుత పట్టణంలోని పురవీధులలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం హనుమంతుపాలెం టిట్కో ఇళ్ల నిర్మాణాన్ని పరిశీలించి పల్లగిరి గ్రామంలో బస్సు యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమా మాట్లాడుతూ సిఎం జగన్ రాష్ట్రాన్ని నాశనం చేసి అప్పులు పాలు చేశారన్నారు. రాష్ట్రాన్ని మళ్లీ గాడిలో పెట్టే సత్తా చంద్రబాబునాయుడుకే ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని చిత్తుగా ఓడించేందుకు ప్రజలు కూడా ఎదురు చూస్తున్నారన్నారు. చంద్రబాబునాయుడు తీసుకొచ్చిన మినీ మ్యానిఫెస్టోతో వైసీపీలో ఆందోళన మొదలైందన్నారు. రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు గ్యారంటీ ఇచ్చే బాధ్యత చంద్రబాబుదేననిఅన్నారు. ఈ కార్యక్రమంలో నెట్టెం రఘురాం, మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, తిరువూరు ఇన్చార్జి దేవదత్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-కంచికచర్ల:** కంచికచర్లలో పరిటాల నుండి బస్సు యాత్ర ప్రారంభమైంది. నియోజకవర్గంలోని నాలుగు మండలాల నాయకులు, కార్యకర్తలు బస్సు యాత్రకు ఘనస్వాగతం పలికారు. పరిటాల గ్రామంలో జాతీయ రహదారి పక్కన గల ఎన్టీఆర్, దేవినేని రమణ, తంగిరాల ప్రభాకరరావు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పరిటాల నుండి కంచికచర్ల, కీసర గ్రామాల మీదుగా బైక్ ర్యాలీ నిర్వహించారు. నందిగామ మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు కోగంటి బాబు, మాజీ ఎంపిపి పరిటాల భాగ్యలక్ష్మి, మాజీ సర్పంచ్ తంగిరాల పద్మావతి, మాగంటి బాబు, నాయకులు పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

కంచికచర్లలో మాట్లాడుతున్న దేవినేని ఉమా

# విద్యావ్యవస్థ బలోపేతానికి కృషి చేయాలి : కలెక్టర్

**ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) :** జిల్లాలో విద్యావ్యవస్థను బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు అన్ని విధాలా కషి చేయాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు జిల్లా అధికారులు క్షేత్రాధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి విద్యావ్యవస్థ, జగనన్నకు చెబుదాం, జగనన్న సురక్ష, పేదలందరికీ ఇళ్లు తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను పటిష్ట పరచాలని సంకల్పించి అనేక సంస్కరణలు తీసుకొస్తోందన్నారు. ఇందులో భాగంగానే నాడు నేడు ద్వారా విద్యాసంస్థల లో మౌలిక సదుపాయాలు కల్పించి వాటి రూపురేఖలను మారుస్తుందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ఎలాంటి భారం కలగకుండా జగనన్న అమ్మఒడి, విద్యా కానుక, వసతి దీవెన, గోరుముద్ద వంటి సదుపాయాలతో పాటు ట్యాబులు కూడా అందించి మంచి ఉపాధ్యాయులచే విద్యా బోధన చేయడం జరుగుతుందన్నారు. నూతన విద్యా విధానంలో భాగంగా విద్యార్థులకు తాజా సాంకేతిక విలువలతో కూడిన విద్యను అందించడం జరుగుతుం దన్నారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు కేటాయించిన 729 ఇంట్రాక్టివ్ ఫ్లాట్ ప్యానల్స్ (ఐఎఫ్ పి) లో ఇప్పటివరకు సరఫరా చేసిన 538 ప్యానల్లను సంబంధిత పాఠశాలల్లో వెంటనే విద్యుత్ కనెక్షన్లతో బిగించి వినియోగంలోకి తీసుకొని రావాలన్నారు. అలాగే జిల్లాకు సరఫరా చేసిన 138 స్మార్ట్ టీవీలను కూడా ప్రాథమిక పాఠశాలల్లో వెంటనే అమర్చి వినియోగించాలన్నారు. పాఠశాలల్లో ఇంకా పూర్తిస్థాయిలో ప్యానల్ను ఏర్పాటు చేయకపోవడం, ఏర్పాటుచేసిన విద్యుత్ సౌకర్యం కల్పించకపోవడం పట్ల పాఠశాల విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ అసంతప్తి వ్యక్తం చేశారని ఈ సందర్భంగా కలెక్టర్ ప్రస్తావించారు. ఇకపై వచ్చిన రోజునే వాటిని బిగించి వినియోగం లోకి తీసుకొచ్చేందుకు తగిన చర్యలు చేపట్టాలన్నారు. ప్యానల్స్ వినియోగానికి సంబంధించి ఉపాధ్యాయులకు సరైన

అవగాహన కల్పించాలన్నారు. వంద శాతం అక్షరాస్యత సాధించే క్రమంలో బడి ఈడు పిల్లలందరిని బడిలో చేర్పించేందుకు మండల విద్యాధికారులు సంబంధిత గ్రామ వార్డు సచివాలయాల సిబ్బంది వాలంటీర్లతో సమన్వయం చేసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో విద్యా సంస్థల్లో ఏమి జరుగుతోంది ఉపాధ్యాయుల పనితీరు ఎలాగుంది సమీక్షించాలని మండల విద్యాధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని తాను ఆకస్మిక తనిఖీలు చేయడం జరుగుతుందని ఆ సమయంలో ఏవైనా లోపాలు ఉంటే బాధ్యులైన వారి పైన కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. ఈ టెలికాన్ఫరెన్స్లో డిఇఓ తెహెరా సుల్తానా డిఎల్డిఓ సుబ్బారావు పలువురు ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

**ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** లైయన్స్ క్లబ్ ఆఫ్ గుడ్లవల్లేరు నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. లైన్స్ క్లబ్ నూతన అధ్యక్షునిగా బొర్రా నాగేశ్వరరావు, కార్యదర్శిగా చలసాని శ్రీధర్, కోశాధికారిగా మేరుగు పెరుమాళ్ళు, మరో 23 మంది డైరెక్టర్లు గా ప్రమాణ స్వీకారాన్ని ఇన్విలేషన్ ఆఫీసర్గా మిరియాల వెంకటేశ్వరరావు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పుట్టగుంట వెంకట సతీష్ కుమార్ పాల్గొన్నారు. ఇండక్షన్, ఇండాక్షనేషన్ ఆఫీసర్లుగా వైస్ గవర్నర్ వన్ గద్దె శేషగిరి వైస్ గవర్నర్ టు వివిపిఎస్ ఆంజనేయులు వ్యవహరించారు. అధ్యక్షునిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం బొర్రా నాగేశ్వరావు ను జిల్లాలోని పలు క్లబ్ల సభ్యులు అధ్యక్షులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొసరాజు బాపయ్య చౌదరి, పూర్వ గవర్నర్ వై పి సి ప్రసాద్, వల్లభనేని వెంకట సుబ్బారావు చౌదరి, పోలవరపు వెంకట్రావు, ఈడుపుగంటి ఉమామహేశ్వరరావు, పొట్లూరి రవికుమార్, చాపరాల గాంధీ ప్రసాద్, జాస్తి సుబ్రహ్మణ్యేశ్వర రావు, జంగం మోహన్ రావు, చాపల బాలాజీ, మతి శ్రీరామ్మూర్తి, పూర్వాధ్యక్షుడు ఎస్ ఆర్ నారాయణ, దేవిశెట్టి రామకష్ణ, డాక్టర్ వల్లూరిపల్లి సుబ్రహ్మణ్యేశ్వర రావు, డాక్టర్ కామినేని అచ్యుత్ బాబు, డి సి ఎస్ వేమూరి సత్యనారాయణ, డి సి టి రామకష్ణ ప్రసాద్, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## శాఖాంబరి ఉత్సవాలు

**ప్రజాశక్తి-గుడివాడ :** స్థానిక మేదర్బజారోని శ్రీగంగానమ్మ దేవస్థానంలో సోమవారం శాఖంబరి ఉత్సవాలు నిర్వహించారు. అమ్మవారికి వేదపండితులు భైరవ బొట్ల భాను కిరణ్ విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పలువురు దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన శాకంబరీ ఉత్సవాల్లో పెద్ద సంఖ్యలో భక్తులకు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కాంక్షిస్తూ ప్రతి ఏటా గంగానమ్మ వారి దేవస్థానంలో శాకంబరి ఉత్సవాలు నిర్వహిస్తున్నామని భక్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## బెరాకా మినిస్ట్రీస్ సేవాభావం ప్రశంసనీయం

**ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) ::** మచిలీపట్నం బెరాకా మినిస్ట్రీస్ సేవాభావం ప్రశంసనీయం అని జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు కొనియాడారు. బెరాకా మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో పలువురు పేద వర్గాల వారికి గహ నిర్మాణం నిమిత్తం, విద్య కొరకు ,మరియు వైద్య ఖర్చులు నిమిత్తం రూ 9,55,510 ల చెక్ లను మరియు సామాగ్రిని బెరాకా మినిస్ట్రీస్ అధినేత బి ఎస్ కిరణ్ పాల్ సోమవారం కలక్టర్ కార్యాలయ అవరణలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు చేతులు మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా డిఆర్ ఓ మాట్లాడుతూ పేదలకు సహాయం చేయాలన్న ఆలోచన రావడం సంతోషించ దగ్గ విషయం అన్నారు.ఇప్పటికే అనేక మంది పేద ప్రజలకు లక్షలాది రూపాయల ఆర్థిక సహాయం అందించిన బెరాకా మినిస్ట్రీస్ అధ్యక్షులు కిరణ్ పాల్ సేవ భావం అభినందనీయం అని కొనియాడారు. బెరాకా మినిస్ట్రీస్ అధ్యక్షులు కిరణ్ పాల్ మాట్లాడుతూ ఈ రోజు మొత్తం తొమ్మిది లక్షల యాభై ఐదు వేల రూపాయలు విలువ గల చెక్ లను అందించడం జరిగిందన్నారు. వీటిలో ముగ్గురుకి గహనిర్మాణం కొరకు రూ 3,06,565 లు,8 మందికి వైద్యం కొరకు రూ 88 వేలు,21 మందికి విద్య కొరకు, 5,20,945 చెక్కులను, స్వయం ఉపాధి కొరకు ఇస్త్రీ షాప్ షెల్టర్ నిర్మాణం కు 40,100 ల చెక్లను అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఐ సి డి ఎస్,పి డి ఎస్ .సువర్ణ , బెరాకా మినిస్ట్రీస్ ఉపాధ్యక్షులు తిరుమని వెంకటేశ్వరరావు , కార్యదర్శి ఆకూరీ ప్రభు దేవా, ఈ. సి. మెంబెర్ లు కాగిత రమాదేవి, బాబు, లు పాల్గొన్నారు.

చెక్కులు అందిస్తున్న దృశ్యం

## అయ్యంకి-మొవ్వ రహదారి గోతులమయం

**ప్రజాశక్తి - మొవ్వ :** మొవ్వ మండలంలోని అయ్యంకి-మొవ్వ ప్రధాన ఆర్ అండ్ బి రహదారి గోతుల కారణంగా సోమవారం రెండు వాహనాలు ప్రమాదానికి లోనైనాయి. ఈ ప్రమాదాలలో ఎవరికీ ఏమికాకపోవడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. పెదపూడి దాటిన తర్వాత అయ్యప్ప స్వామి మందిరానికి సమీపంలోభీమనది పంట కాలవ దగ్గరలో గల భారీ గోతుల వద్ద పామర్రు నుంచి చల్లపల్లి వైపు వెళ్తున్న లోడుతో గలలారీ ఇరుక్కుపోయింది. దీనితో వాహనాలు రాకపోకలు ను అయ్యంకి నుంచి పెడసనగల్లు మీదుగా కూచిపూడి వైపు మళ్ళించారు. అదేవిధంగా విజయవాడ వైపు వెళ్లే వాహనాలను కష్ణాపురం, వీరంకిలాకు మళ్ళించారు. అయితే మధ్యాహ్నానికి వాహనాన్ని గోతుల నుంచి తొలగించడంతో ట్రాఫిక్ ను యధాతథంగా కొనసాగించారు. అదేవిధంగా మొవ్వ గ్రామ పొలిమేరలలో గల గోతుల వద్ద ఇటుకరాయి వెళుతున్న ట్రాక్టర్ ట్రక్కు బోల్తా పడింది. ట్రాక్టర్ ఇంజన్ కి ట్రక్కుకు మధ్యలో గల లింకు ఊడిపోవడంతో బోల్తా పడింది. అయితే ఎవరికి ఏ విధమైన ప్రమాదాలు జరగలేదు. ఆదివారంరాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షంతో నీళ్ల నిలబడిపోయి ఈ సంఘటనలు జరిగాయి. ఈ ప్రమాదాలు తరచుగా జరుగుతూనే ఉన్నాయని పెద్ద వాహనాలు కాబట్టి వెలుగు చూశాయని, ద్విచక్ర వాహనదారులు కింద పడ్డా వెంటనే తమ వాహనాలను తీసుకుని వెళ్లిపోవడంతో వెలుగు చూడటం లేదని ఆయా ప్రాంత వాసులు పేర్కొన్నారు. కాగా ఈ రహదారుల గోతులపై వివిధ పత్రికలు ఎన్నిసార్లు రాసినా అటు అధికారంలో గాని ఇటు ప్రజాప్రతినిధులలో గాని ఏ విధమైన చలనం లేదని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఈ ప్రమాదాలను దష్టిలో పెట్టుకొని అధికారులు స్పందించి కనీసం లో కనీసం గా గోతులు పూడిపించడానికైనా అధికారులు నడుంబిగించాలని పలువురు కోరుతున్నారు.

## కెవికెలో జాతీయ మత్స్య రైతు దినోత్సవం

**ప్రజాశక్తి-ఘంటసాల :** జాతీయ మత్స్య రైతు దినోత్సవం సందర్భంగా ఘంటశాల కషి విజ్ఞాన కేంద్రంలో మత్స్య రైతు సన్మాన సభ సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి భావదేవరపల్లి ఫిషరీస్ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్, డా. ఎ.చంద్రశేఖర్ రావు మాట్లాడుతూ దేశ ఆక్వా రంగ ప్రగతిలో ఆంధ్ర మత్స్య రైతులు సాధించిన ఘనత గురించి వివరించారు. మత్స్య రైతు దినోత్సవం ఆవశ్యకతని, నాణ్యమైన చేప పిల్లలు, రొయ్య పిల్లలు సాగు ఆవశ్యకతను వివరించారు. రైతులకు నాణ్యమైన సీడ్ అందించడంలో ఏపీఎస్ఏ డిఏ యాక్ట్ ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేయడం ద్వారా మత్స్యశాఖ పాత్రను వివరించారు. మత్స్యశాఖ ఫిషరీస్ ఇన్స్పెక్టర్ సోమశేఖర్, మత్స్య రైతులకు ఆంధ్రప్రదేశ్ మత్స్యశాఖ అందిస్తున్న సబ్సిడిలు గురించి వివరించారు. కషి విజ్ఞాన కేంద్రం మత్స్య శాస్త్రవేత్త జె.యశ్వంత్ కుమార్ ఆక్వారైత్తులు శాస్త్ర సాంకేతిక మెళకువలు పాటించి అధిక దిగుబడి పొందటానికి ఉన్న అవకాశాలను వివరించారు. కషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ మాట్లాడుతూ కె.వి.కెలో రైతులకు అందుబాటులో ఉన్న ఇతర వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానాన్ని మరియు కొత్త వంగడాలను రైతులు సద్వినియోగం చేసుకోవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ వారి సహకారంతో మత్స్యరంగంలో అభివద్ధి పథంలో ఉన్న రైతులను గుర్తించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డా.మంజువాణి, డా.నవీన్, కష్ణవేణి మరియు విలేజ్ ఫిషరీస్ అసిస్టెంట్ స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## హోంగార్డుకు చెక్కు అందజేత

**ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ :** సుదీర్ఘకాలం పాటు హెూంగార్డుగా విధులు నిర్వర్తించి పదవీ విరమణ చేసిన టి వెంకట సుబ్బా రావుకు హెూమ్ గార్డ్స్ వన్డే కాంట్రిబ్యూషన్ రూ 3,86,950 చెక్కును సోమవారం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ పి జాషువా అందచేశారు. జిల్లా హెూంగార్డ్స్ విభాగంలో విధులు నిర్వర్తిస్తూ హెూంగార్డ్ సుబ్బారావు జూన్ 1 వ తేదీ పదవి విరమణ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ భవిష్యత్తులో ఎలాంటి సమస్య వచ్చినా, ఏ రకమైన ఇబ్బందులు ఎదురైనా ధైర్యంగా తెలుపవచ్చని చెప్పారు. పదవీ విరమణ పొందినప్పటికీ కుటుంబ సభ్యులేనని, పోలీస్ శాఖ ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

కాగడాల ప్రదర్శన నిర్వహిస్తున్న టిడిపి నాయకులు

## యువగళం పాదయాత్రకు సంఘీభావంగా కాగడాల ప్రదర్శన

**ప్రజాశక్తి-అవనిగడ్డ :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా లోకేష్ చేపట్టిన యువగలం పాదయాత్ర 2000 కిలోమీటర్లకు చేరుకున్న సందర్భంగా అవనిగడ్డ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సంఘీభావంగా సోమవారం సాయంత్రం కాగడాల ప్రదర్శన నిర్వహించారు. పార్టీ కార్యాలయం నుండి కాగడాలతో ప్రదర్శన చేస్తూ రాజీవ్ సెంటర్ దగ్గరికి వచ్చి ప్రదర్శన నిర్వహించారు ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, ఘంటసాల రాజమోహన్రావు, రావి రత్నగిరి, మాచవరపు ఆదినారాయణ, బండే రాఘవ, కర్ర సుధాకర్, అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, ఉప్పాల ప్రసాద్, షేక్‌బాబావలి పాల్గొన్నారు.

# కదంతొక్కిన అంగన్వాడీలు

(మొదటి పేజీ తరువాయి)
సమస్యలు పరిష్కరించేంత వరకు పోరాటం ఆపేది లేదని శపథం చేశారు. ఈ ధర్నాల్లో నేతలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు తెలంగాణా కన్నా వేతనాలు పెంచాలని, ఐసిడిఎస్‌ను బలోపేతం చేయాలని, సుప్రీంకోర్టు తీర్పుకనుగుణంగా గ్యాట్యూటీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. క్షేత్రస్థాయిలో రకరకాల పనులు అప్పగిస్తుండడంతో అంగన్వాడీలపై నిత్యం పని భారం పెరిగిపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. మోడీ విధానాలతో దేశవ్యాప్తంగా మహిళలు, ఐసిడిఎస్ ఉద్యోగులపై దాడులు, హింస పెరిగిపోతున్నాయని విమర్శించారు. అంగన్వాడీలకు వేతనాలు పెంచుతామని 2018లో చెప్పిన మోడీ ప్రభుత్వం ఇప్పటి వరకు పెంచలేదన్నారు. మరోపక్క ఐసిడిఎస్‌ను నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచడంలేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించకపోతే ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

విజయవాడలో జరిగిన ధర్నాలో ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సుబ్బరావమ్మ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి, శ్రామిక మహిళా రాష్ట్ర కన్వీనర్ కె.ధనలక్ష్మి, కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి అంద్ర మాల్యాద్రి, యూనియన్ ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు టి.గజలక్ష్మి, ఎన్.సిహెచ్.సుప్రజ, జిల్లా గౌరవాధ్యక్షులు డివి.కృష్ణ, సిఐటియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎ.వెంకటేశ్వరరావు, ఎన్‌సిహెచ్ శ్రీనివాస్, శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ ఎ.కమల, వివిధ సంఘాల నేతలు పిల్లి నరసింహారావు, కె.గోపాల్, కె శ్రీదేవి, గాదె ఆదిలక్ష్మి, ఎంవి సుధాకర్, కె దుర్గారావు, సిహెచ్.సుభాని, ఎంఎన్ పాత్రుడు, ఇవి నారాయణ, రాజు, జైనీ రత్నకుమారి, పుష్పకుమారి, ఎల్లారాణి, సువర్చల, షేక్ కాజాబి పాల్గొన్నారు.

మచిలీపట్నంలో జరిగిన ధర్నాలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఉమామహేశ్వరరావు, యూనియన్ కృష్ణాజిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం.నిర్మల జ్యోతి, ఏ.రమాదేవి, గౌరవ అధ్యక్షులు చౌటుపల్లి రవి, వివిధ సంఘాల నేతలు ఎం.పోలి నాయుడు, కళ్లెం వెంకటేశ్వరరావు, పి.ధనశ్రీ, బూర సుబ్రహ్మణ్యం, సిహెచ్.జయరావు, ఎం.డి యునాస్, సిహెచ్.నాంచారమ్మ, ఎం.సువర్ణ లత, ఉమారాణి, ఎస్.విజయలక్ష్మి, రేవతి, గోపి లక్ష్మి, గీత పాల్గొన్నారు.

IN THE COURT OF THE VII ADDL. DISTRICT JUDGE: VIJAYAWADA
I.A.No.767 / 2022,
I.A.No.768 / 2022,
I.A.No.769 / 2022
in O.S.No.228 / 2015
Between:
Smt. Bondu Annapoorna,W/o Sambasivarao, Indian, Hindu, aged about 57 years, Properties, Door No. 55-20/1-4B, 202, Ridge Grandeur, CTO Colony, Road No-2, Behind NAC,Vijayawada, NTR District ......Petitioner / Plaintiff
And
1. Koneru Poornachandra Rao (Died)
2. Koneru Jhansi Lakshmi,W/o Koneru Poornachandra Rao, Hindu, aged about 63 years,Properties, Door No.39-2-19A, Plot No.30A,City Central Colony, Labbipet, Vijayawada-10
3.Koneru Sri Lakshmi, W/o Pinnamaneni Mahesh, D/o Koneru Poornachandra Rao, Hindu, aged about 44 years, Properties, 345 Falls,ROVEDR ROCKVILLE, MARYLAND, USA
4. Dr.Koneru Kalyani Sree, D/o Koneru Poornachandra Rao, Hindu, aged about 40 years, Annapurna Residency, Near Coffee Day, D.V. Manor Road, Vijayawada-10
5. Koneru Pavan Kumar,S/o Koneru Poornachandra Rao, Hindu, aged about 42 years, Plot No.E-2,House No.17 (Old No.9), Padmanabha avenue, 2 nd Main Road, Gandhi Nagar, Adayar-600020, Chennai
….Respondents
*****
In the above mentioned Proceedings the Hon'ble VII Addl. District judge Court,Vijayawada was pleased to order Notices to the Respondents No.2 to 5 by way of publication as substitute of service. The above matter is stands posted to 07-08-2023. Hence the Respondents No.2 to 5 are requested to attend before the above mentioned Hon'ble Court on 07-08-2023 at 10.30 A.M., either in person or through their advocates failing which the matter will be decided exparte.
Ch.Manmadha Rao,
Smt.Ch.Nirmalatha,
Advocates, Labbipeta,
Vijayawada-10,
Vijayawada, Cell.9885443339
10-07-2023

IN THE COURT OF THE 2nd ADDL. SENIOR CIVIL JUDGE AT VIJAYAWADA
I.P. No. 62/2022
Between:
Gouse Shaik ... Petitioner
AND
P. Krupavaram and others .... Respondants
To,
K. Srinivasa Rao, S/o. Surya Rao, R/o. D.No.11-63, Durga Nagar, J.D. Nagar, Electricity Colony, Patamata, Vijayawada-520010. - R5.
ఇందలి పైన తెలిపిన కేసులో 5వ రెస్పాండెంట్/ప్రతివాది హాజరు నిమిత్తం ది.27-07-2023వ తేదీన పైన తెలిపిన కోర్టు నందు వాయిదా వేసియున్నారు. కావున ఇందులో 5వ రెస్పాండెంట్ సదరు వాయిదా నాడు ఉదయం గం.10.30 ని.లకు స్వయంగా గానీ, న్యాయవాది గారి ద్వారా గానీ హాజరై పైన తెలిపిన కేసులో మీ వాదన కొనసాగించగలరు. అట్లు కాని పక్షంలో పై కేసును మీ పరోక్షమునందు విచారించి తీర్మానింపబడును.
**వాయిదా తేది : 27-07-2023**
**// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము //**
**కమ్మిలి వేణుగోపాలస్వామి,** పిటీషనర్ తరపు న్యాయవాది
విజయవాడ. సెల్: 98481 38389

IN THE COURT OF THE SPECIAL DISTRICT JUDGE, ERODE
I.A. No. 2 / 2023
IN
M.C.O.P. NO. 58/2021
MALLIGA, W/o Marimuthu,
D.No.86, Ganapathypuram,
Old Register Office Road,
Karungalpalayam - 638 003 ..... Petitioner
Vs
Pitchaiah Muthu @ Pitchai Muthu,
S/o Veeraswamy, 21-10/3-89B, Sri Nagar,
Vijayawada, Vijayawada Urban,
Krishna- 520 011 .....Respondent No.4
NOTICE
The above case was filled by the Petitioner for claiming compensation for the injuries caused in a motor accident. In this petition you are added as a Respondent No.4. Further the above case was posted on 24.07.2023 for your appearance in person or through an advocate before the above mentioned Hon'ble Court at above 10.00am. Failing which the matter will be decided in you absence. Please take notice.
//By court order//
Date : 29.06.2023.
Place: Erode.
C. Paraneedharan, B.Sc.,(Agri), B.L.,
Advocates, Tiruchengode,
CELL : 98427 40101

IN THE COURT OF THE SPECIAL DISTRICT JUDGE, ERODE
I.A. No. 3 / 2023
IN
M.C.O.P. NO. 57/2021
PREMA,W/o Mani,
D.No.8/3, M.S.K. Arcade,
Kamarajar Street Opp., Nadar Medu,
Erode District - 638 002 ..... Petitioner
Vs
Kanni Amsavalli,
W/o Kanni Eswaran, #21-13-90c/5, 3rd Line,
Nethaji road, Madhura Nagar,
Vijayawada- 520011 .....Respondent No.5
NOTICE
The above case was filled by the Petitioner for claiming compensation for the injuries caused in a motor accident. In this petition you are added as a Respondent No.5. Further the above case was posted on 24.07.2023 for your appearance in person or through an advocate before the above mentioned Hon'ble Court at above 10.00am. Failing which the matter will be decided in you absence. Please take notice.
//By court order//
Date : 29.06.2023.
Place: Erode.
C. Paraneedharan, B.Sc.,(Agri), B.L.,
Advocates, Tiruchengode,
CELL : 98427 40101

IN THE COURT OF THE SPECIAL DISTRICT JUDGE, ERODE
I.A. No. 2 / 2023
IN
M.C.O.P. NO.57/2021
PREMA,W/o Mani,
D.No.8/3, M.S.K. Arcade,
Kamarajar Street Opp., Nadar Medu, Erode
District - 638 002 ..... Petitioner
Vs
Pitchaiah Muthu @ Pitchai Muthu,
S/o Veeraswamy, 21-10/3-89B, Sri Nagar,
Vijayawada, Vijayawada Urban,
Krishna- 520 011 .....Respondent No.4
NOTICE
The above case was filled by the Petitioner for claiming compensation for the injuries caused in a motor accident. In this petition you are added as a Respondent No.4. Further the above case was posted on 24.07.2023 for your appearance in person or through an advocate before the above mentioned Hon'ble Court at above 10.00am. Failing which the matter will be decided in you absence. Please take notice.
//By court order//
Date : 29.06.2023.
Place: Erode.
C. Paraneedharan, B.Sc.,(Agri), B.L.,
Advocates, Tiruchengode,
CELL : 98427 40101

IN THE COURT OF THE SPECIAL DISTRICT JUDGE, ERODE
I.A. No. 2 / 2023
IN
M.C.O.P. NO. 59/2021
ANGAMUTHU, S/o Arunachalam,
D.No.4/21A, Kanniravuthar Kulam,
Vasanthapuram Street, Veerapanchathiram Post,
Eroad District - 638 004 ..... Petitioner
Vs
Pitchaiah Muthu @ Pitchai Muthu,
S/o Veeraswamy, 21-10/3-89B, Sri Nagar,
Vijayawada, Vijayawada Urban,
Krishna- 520 011 .....Respondent No.4
NOTICE
The above case was filled by the Petitioner for claiming compensation for the injuries caused in a motor accident. In this petition you are added as a Respondent No.4. Further the above case was posted on 20.07.2023 for your appearance in person or through an advocate before the above mentioned Hon'ble Court at above 10.00am. Failing which the matter will be decided in you absence. Please take notice.
//By court order//
Date : 29.06.2023.
Place: Erode.
C. Paraneedharan, B.Sc.,(Agri), B.L.,
Advocates, Tiruchengode,
CELL : 98427 40101

IN THE COURT OF THE SPECIAL DISTRICT JUDGE, ERODE
I.A. No. 3 / 2023
IN
M.C.O.P. NO. 58/2021
MALLIGA, W/o Marimuthu,
D.No.86, Ganapathypuram,
Old Register Office Road,
Karungalpalayam - 638 003 ..... Petitioner
Vs
Kanni Amsavalli,
W/o Kanni Eswaran, #21-13-90c/5, 3rd Line,
Nethaji road, Madhura Nagar,
Vijayawada- 520011 .....Respondent No.5
NOTICE
The above case was filled by the Petitioner for claiming compensation for the injuries caused in a motor accident. In this petition you are added as a Respondent No.5. Further the above case was posted on 24.07.2023 for your appearance in person or through an advocate before the above mentioned Hon'ble Court at above 10.00am. Failing which the matter will be decided in you absence. Please take notice.
//By court order//
Date : 29.06.2023.
Place: Erode.
C. Paraneedharan, B.Sc.,(Agri), B.L.,
Advocates, Tiruchengode,
CELL : 98427 40101

**సవరణ**
ది.09-07-2023వ తేదీన ప్రజాశక్తి ఎన్.టి.ఆర్. జిల్లా 6వ పేజీలో ప్రచురించబడిన కె.శ్రీనివాసరావు, బి.శ్రీనివాస్ గార్ల 4వ జూనియర్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ వారి కోర్టు కాకినాడ 2 నోటీసులలో ఐ.ఎ.నెం. 1107/2022, ఓ.ఎస్.నెం. 651/2022 అని పొరపాటుగా ప్రచురించబడినది. దానికి బదులుగా ఐ.ఎ.నెం.651/2022, ఓ.ఎస్.నెం.1107/2022 అని 2 కోర్టు నోటీసులలో సరిచేసి చదువుకొనగలరు.
ఇట్లు
**కె.శ్రీనివాసరావు**
**బి.శ్రీనివాస్,** అడ్వకేట్స్, కాకినాడ.

**పేరు మార్పు**
నా పేరు బోల్లవరపు భాస్కర్ S/o బోల్లవరపు సుధాకర్, నివాసం : డోర్ నెం. 33-22-13/ఎ, విశాలాంధ్ర ప్రెస్ రోడ్డు, చుట్టుగుంట, మారుతీనగర్, విజయవాడ. తెలియజేయునది ఏమనగా..
నా పూర్వపు పేరు **బోల్లవరపు భాస్కర్** (BOLLAVARAPU BHASKAR) నుండి **అరహన్ బోల్లవరపు (ARHAAN BOLLAVARAPU)** గా మార్పు చేయడమైనది. నేటి నుండి నా పేరును
**ARHAAN BOLLAVARAPU**
S/o Bollavarapu Sudhakar గా పిలవబడును.

**దస్తావేజులు పోయినవి**
నా క్లయింటు ఎన్.టి.ఆర్.జిల్లా, గంపలగూడెం మండలం, ఆర్లపాడు గ్రామ కాపురస్తులు పసుమర్తి సత్యనారాయణ గారి కుమారుడు రామకోటేశ్వరరావు గారు నాకు ఇచ్చిన సంజాయిషీ ప్రకారం యిందుమూలంగా తెలియజేయునదేమనగా.. నా క్లయింటు 06-07-2023న తన గ్రామమైన ఆర్లపాడు వారి ఇంటి వద్ద నుండి గంపలగూడెం తహశీల్దార్ కార్యాలయానికి వస్తుండగా యన్‌టిఆర్ జిల్లా, గంపలగూడెం మండలం, ఆర్లపాడు రెవెన్యూ గ్రామంలోని ఆర్.యస్.నెం. 243/2ఎ దాఖలా య.2-16 సెంట్ల భూమికి సంబంధించిన రిజిష్టర్ దస్తావేజు నెంబర్ 2237/2006 (యస్.ఆర్.ఓ. తిరువూరు) ఎచ్చటనో పోయినది. కావున ఎవరికైనను దొరికిన యెడల నా క్లయింటుకు గాని, మాకు గాని తెలియజేయగలరు.
**గోగిరెడ్డి కృష్ణారెడ్డి,**
**అడ్వకేట్,**
**గంపలగూడెం-తోటమూల**
గంపలగూడెం **యన్‌టిఆర్‌జిల్లా.**
9-7-2023 సెల్ : **9866818196**

IN THE COURT OF THE SPECIAL DISTRICT JUDGE, ERODE
I.A. No. 3 / 2023
IN
M.C.O.P. NO. 60/2021
ARUNACHALAM, S/o Chithanathan,
D.No.9/263, Perundurai Road,
Kumalan Kuttai,
Eroad District - 638 011 ..... Petitioner
Vs
Kanni Amsavalli,
W/o Kanni Eswaran, #21-13-90c/5, 3rd Line,
Nethaji road, Madhura Nagar,
Vijayawada- 520011 .....Respondent No.5
NOTICE
The above case was filled by the Petitioner for claiming compensation for the injuries caused in a motor accident. In this petition you are added as a Respondent No.5. Further the above case was posted on 20.07.2023 for your appearance in person or through an advocate before the above mentioned Hon'ble Court at above 10.00am. Failing which the matter will be decided in you absence. Please take notice.
//By court order//
Date : 29.06.2023.
Place: Erode.
C. Paraneedharan, B.Sc., (Agri), B.L.,
Advocates, Tiruchengode,
CELL : 98427 40101

IN THE COURT OF THE HON'BLE MACT/ X Addl. CHIEF JUDGE CITY CIVIL COURT; AT HYDERABAD
O.P.NO. : 1927 of 2022
Between:
S.Subbu ...Petitioners
AND
M/S. NCL Industries Ltd.,
&another ...Respondents
To,
1.M/s. NCL Industries Ltd, epby K. Gautham, O/o.Survey No. 30,31, Pinapaka, Main Road, G. Kondur, Krishna Dist.,
2. Shaik Khaja Miya S/o. Khaleel Miya, Age Major, Occ: Driver, R/o.H.No.3-2-80, Nehru Nagar, Khammam Urban
please take notice that the above petitioner had filed the case for grant of compensation for the injuries sustained by me in a motor vehicle accident which occurred on 19-7-2022 under the limits of P.S.Nadiama
The above case is posted to **27-07-2023 10-30 AM** for your appearance and counter. If you fail to appear before this Hon'ble Court on specified date and time either in person or through an advocate, else the case will be decided exparte.
(BY ORDER OF THE COURT)
P.V.RAMANA MURTHY
ADVOCATE
COUNSEL FOR THE PETITIONER
H.NO. 3-7-6 Sri Sai Nagar Colony, Mansoorabad L.B Nagar, Hyderabad-68
Cell No; 9391008850

IN THE COURT OF THE SPECIAL DISTRICT JUDGE, ERODE
I.A. No. 2 / 2023
IN
M.C.O.P. NO. 60/2021
ARUNACHALAM, S/o Chithanathan,
D.No.9/263, Perundurai Road,
Kumalan Kuttai,
Eroad District - 638 011 ..... Petitioner
Vs
Pitchaiah Muthu @ Pitchai Muthu,
S/o Veeraswamy, 21-10/3-89B, Sri Nagar,
Vijayawada, Vijayawada Urban,
Krishna- 520 011 .....Respondent No.4
NOTICE
The above case was filled by the Petitioner for claiming compensation for the injuries caused in a motor accident. In this petition you are added as a Respondent No.4. Further the above case was posted on 20.07.2023 for your appearance in person or through an advocate before the above mentioned Hon'ble Court at above 10.00am. Failing which the matter will be decided in you absence. Please take notice.
//By court order//
Date : 29.06.2023.
Place: Erode.
C. Paraneedharan, B.Sc.,(Agri), B.L.,
Advocates, Tiruchengode,
CELL : 98427 40101

IN THE COURT OF THE SPECIAL DISTRICT JUDGE, ERODE
I.A. No. 3 / 2023
IN
M.C.O.P. NO. 59/2021
ANGAMUTHU, S/o Arunachalam,
D.No.4/21A, Kanniravuthar Kulam,
Vasanthapuram Street, Veerapanchathiram Post,
Eroad District - 638 004 ..... Petitioner
Vs
Kanni Amsavalli,
W/o Kanni Eswaran, #21-13-90c/5, 3rd Line,
Nethaji road, Madhura Nagar,
Vijayawada- 520011 .....Respondent No.5
NOTICE
The above case was filled by the Petitioner for claiming compensation for the injuries caused in a motor accident. In this petition you are added as a Respondent No.5. Further the above case was posted on 20.07.2023 for your appearance in person or through an advocate before the above mentioned Hon'ble Court at above 10.00am. Failing which the matter will be decided in you absence. Please take notice.
//By court order//
Date : 29.06.2023.
Place: Erode.
C. Paraneedharan, B.Sc.,(Agri), B.L.,
Advocates, Tiruchengode,
CELL : 98427 40101

# సమస్యలుంటే ధైర్యంగా ఫిర్యాదు చేయండి: ఎస్‌పి

**ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ :** సమస్యలు ఉంటే దిగులు చెందకుండా ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని, ఫిర్యాదులపై విచారణ జరిపి చట్టపరిధిలో న్యాయమందిస్తామని జిల్లా ఎస్పీ శ్రీ పి జాషువా అన్నారు. సోమవారం స్థానిక పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్పందనకు సమస్యలతో వచ్చిన ప్రజల నుండి స్వయంగా ఎస్పీ ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్య ఏదైనా చట్ట పరిధిలో పరిష్కారం అందించడానికి జిల్లా పోలీస్ ఎల్లవేళలా సిద్ధంగా ఉంటుందని భరోసా ఇచ్చారు. జిల్లా నలుమూలల నుండి వివిధ రకాల సమస్యలతో వచ్చిన ప్రజలతో ముఖాముఖి మాట్లాడారు. ఫిర్యాదులను సానుకూలంగా విని, నిర్ణీత సమయం లోపల చట్టపరిధిలో పరిష్కారం అందిస్తామని హామీ ఇచ్చారు.

సమస్యలు వింటున్న ఎస్‌పి జాషువా

**స్పందన స్వీకరించిన కొన్ని ఫిర్యాదులు**

గుడ్లవల్లేరు మండలం, పురిటిపాడు గ్రామానికి చెందిన రాజులపాటి విజయలక్ష్మికు ఇద్దరు కుమారులు. చిన్న కుమారుడు తాపీ పనులు చేసుకుని జీవిస్తున్నాడు. కాగా గుమ్మడి స్వాతి అనే మహిళ చిన్న కుమారుడితో కలిసి తాపీ పనులు చేస్తూ, బంధువుల నుండి డబ్బులు తన చిన్న కుమారుడి ఫోన్ పే అకౌంట్ కి పంపించారంటూ డబ్బులు ఇవ్వాలంటూ పరువు తీస్తానని బెదిరించినట్లు ఫిర్యాదులో పేర్కొంది. ప్రస్తుతం ఆమె కుమారుడు పనికి వెళ్ళాలన్నా భయపడుతున్నాడని స్వాతి చర్యలు తీసుకోవాలని కోరింది. అలాగే మచిలీపట్నం గాంధీనగరుకు చెందిన శ్రావణం కుసుమ కుమారికు ఇద్దరు మగ పిల్లలు, ఒక కుమార్తె సంతానం ఉన్నారు. కాగా ఆమె చిన్న కుమారుడైన శ్రావణం సురేష్ కుమార్ అతని భార్య శ్రావణ సీతారావమ్మతో కలిసి ఒకే ఇంటిలో నివాసం ఉంటున్నారు. అయితే కొడుకు, కోడలు కలిసి ఆమెను మానసికంగా, శారీరికంగా ఇబ్బందులకు గురి చేస్తూ ఇంటి దస్తావేజులు దాచి పెట్టి ఇంట్లో నుంచి వెళ్లిపోవాలంటూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొంది. న్యాయం చేయాలని ఎస్పీని కోరింది. అలాగే మచిలీపట్నం ఈడేపల్లికి చెందిన పోసిన నాగ భవాని 2020 జులైలో కొట్టి మహేష్ ను ప్రేమించి కులాంతర వివాహం చేసుకుంది. కొన్ని రోజులకు ఇరువురు పెద్దలు పెళ్లికి అంగీకరించారు. కాగా ఆమె భర్త, అత్తమామల కోరిక మేరకు ఫిర్యాదు తల్లి రూ 5 లక్షలు కట్నం, చైను, ఉంగరం కలిపి 20 గ్రా బంగారాన్ని అదే విధంగా రూ 20 వేలు ఆడపడుచు కట్నంగా ఇచ్చారు. మూడు నెలలు కాపురం సజావుగా సాగిన అనంతరం అత్త, భర్త కులం చూపిస్తూ అనేక మాటలతో ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొంది. మరో రెండు లక్షల రూపాయలు సొమ్మును అదనంగా కట్నం తీసుకురమ్మని మానసికంగా, శారీరకంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని న్యాయం చేయాలని ఎస్పీని కోరింది.

చలో కలెక్టర్‌లో పాల్గొన్న చల్లపల్లి మండల అంగన్వాడీలు

## చలో కలెక్టరేట్‌కు తరలిన అంగన్వాడీలు

**ప్రజాశక్తి-చల్లపల్లి :** అంగన్వాడీ కార్యకర్తల సమస్యలు పరిష్కరిం చాలని కోరుతూ సిఐటియు పిలుపుమేరకు మచిలీపట్నం కలెక్టర్ కార్యాలయం వద్ద జరుగుతున్న 36 గంటల నిరసన కార్యక్రమానికి చల్లపల్లి మండల సిఐటియు అధ్యక్ష,కార్యదర్శులు జి విజయలక్ష్మి, మహమ్మద్ కరీముల్లా ఆధ్వర్యంలో కార్యకర్తలు మంగళవారం తరలి వెళ్లారు.

## ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు : ఎడిఎ

**ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం) :** ఎరువులను అధిక రేట్లకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఏడిఏ సునీల్ హెచ్చరించారు. సోమవారం ఉంగుటూరు లోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఎరువులు, పురుగు మందులు షాపులు విక్రయించే వ్యాపారులతో సమావేశం నిర్వహించారు. సునీల్ మాట్లాడుతూ.. ప్రతి షాపు వద్ద స్టాక్ రిజిస్టర్లు మెయింటైన్ చేయాలని, ప్రభుత్వం నిర్ణయించిన రేట్లకు మాత్రమే ఎరువులు అమ్మాలని, కాదని ఇష్టానుసారంగా అమ్మితే షాపులు సీజ్ చేసామని చెప్పారు. లైసెన్సులు రెన్యువల్ చేయించుకోవా లన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకలు

**ప్రజాశక్తి కోడూరు :** బీసీ సేన ఆధ్వర్యంలో కోడూరు ప్రధాన సెంటర్లో టిఎస్ఆర్ గ్రూప్ చైర్మన్, ఉమ్మడి కష్ణా జిల్లా బీసీ సేన అధ్యక్షులు తిరుపతి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కోడూరు మండల బీసీ సేన అధ్యక్షులు కొండవీటి సురేష్ ఆధ్వర్యంలో ప్రధాన సెంటర్లో ఏర్పాటు చేసిన కేకును నాలుగో వార్డ్ మెంబర్ వేముల యాలాద్రి పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ప్రధాన సెంటర్లో భారీ బాణాసంచా కాల్చి తిరుపతి శ్రీనివాసరావు కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రజలకు మిఠాయిలు పంచారు. బీసీ సేన కోడూరు మండల అధ్యక్షులు కొండవీటి సురేష్, బిసి సేన నాయకులు అద్దంకి కష్ణ, అవనిగడ్డ శ్రీనివాసరావు, రామాను రామ్మోహన్రావు, బత్తుల శ్రీహరి, కాగితాల సుదర్శన్, ఓలేటి ఆంజనేయులు పాల్గొన్నారు. అలాగే ఐదవ వార్డులో కూడా తిరుపతి శ్రీనివాసరావు పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. వేముల చిట్టి బాబు యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భారీ కేకును కట్ చేశారు. తిరుపతి ప్రసాద్, వేముల శివ నాగరాజు, బత్తుల శ్రీహరి, వేముల హరికష్ణ, సాంబయ్య పాల్గొన్నారు.

## పేదల కోసమే 'జగనన్న సురక్ష' : వంశీ

**ప్రజాశక్తి-గన్నవరం :** గన్నవరం పంచాయతీ పరిధి లోని దళితవాడ పాత గన్నవరం ఏరియాలోని 3,4 సచివాలయాల్లో సోమవారం జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. 1363 మందికి వివిధ రకాల సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే వంశీ మాట్లాడుతూ.. ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడానికి వివిధ రకాల బహత్తర పథకాలను సీఎం జగన్ తీసుకొస్తున్నారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లోనూ జగన్ కు ప్రజలంతా అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనగాని రవి, జడ్పిటిసి ఏఈ రాణి, సర్పంచ్ నిడమర్తి సౌజన్య, ఎంపీడీవో సత్య కుమార్ పాల్గొన్నారు.

## డ్రిప్ ఇరిగేషన్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలి

**ప్రజాశక్తి - మొవ్వ :** మొవ్వ మండలంలో డ్రిప్ ఇరిగేషన్ పై పంటలు సాగు చేసుకునేందుకు రైతులు ముందుకు రావాలని పామర్రు జోన్ ఉద్యానవన శాఖ అధికారిణి జల్లి కీర్తి దేవ్ పిలుపునిచ్చారు. ఆమె పామర్రు హెచ్ఓగా బాధ్యతలు తీసుకున్న అనంతరం తొలిసారి మొవ్వ మండలంలోని కూచిపూడి రైతు భరోసా కేంద్రానికి విచ్చేసి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అరటి, పసుపు, కంద, బొప్పాయి తదితర పైర్లను సాగు చేసుకునే రైతులు సాగు నీటి ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం అందించే డ్రిప్పు ఇరిగేషన్ లాంటి సౌకర్యాలను వినియోగించుకోవాలని సూచించారు . ఈ సందర్భంగా ఆమె రైతులను పరిచయం చేసుకొని ఉద్యానవన శాఖ పర్యవేక్షణలో కొనసాగే పైరులకు అందజేసే రాయితీ తదితర అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో బాపులపాడు హార్టికల్చరల్ ఆఫీసర్ ఇస్లావత్ హర్ చంద్, కూచిపూడి జొన్నలగడ్డ కుమార సోమేశ్వర్ పాల్గొన్నారు. హార్టికల్చర్ ఆఫీసర్ దీప్తి మొవ్వ, ఘంటసాల, చల్లపల్లి, పామర్రు, గుడివాడ గుడ్లవల్లేరు, మండలాల అధికారిగా సేవలందించనున్నారు.

# దేవస్థానం భూమి కబ్జా దారుణం : టిడిపి

**ప్రజాశక్తి-గుడివాడ :** శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థాన భూములను అధికార పార్టీ నాయకుల కబ్జా చేస్తుంటే అధికారలు ఏమి చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు ప్రశ్నించారు. సోమవారం స్థానిక కోమరగుండంలోని శ్రీ వీరాంజనేయస్వామి వారి దేవస్థాన భూముల్లో రేకుల షెడ్డు వేసి సాయిబాబా విగ్రహాన్ని ఏర్పాటు చేసిన ప్రాంతాన్ని పార్టీ నేతలతో కలిసి రావి వెంకటేశ్వరరావు పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కోట్లాది రూపాయల భూముల్లో ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు షెడ్లు వేస్తుంటే ఏం చేస్తున్నారని అధికారులను ఆయన ప్రశ్నించారు. 24 గంటల్లో షెడ్లను తొలగించుకుంటే తామే రంగంలోకి దిగుతామన్నారు. భక్తుల ముసుగులో అధికార పార్టీ నేతల అండతో కోట్లాది రూపాయల స్థలాన్ని కబ్జా చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త తుమ్మలపల్లి పరేష్, దేవదాయ శాఖ అధికారులు శ్రీనివాస్,ప్రసాద్, టిడిపి పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు పాల్గొన్నారు.

## జనసేన... జనబాట

**ప్రజాశక్తి-గూడూరు :** పెడన నియోజవర్గ జనసేన పార్టీ నాయకులు జనసైనికులు పార్టీని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేయాలనే ఉద్దేశంతో గూడూరు మండలం గండ్రం గ్రామంలో జనసేన - జనబాట కార్యక్రమం నిర్వహించారు.ప్రతి ఇంటికి, ప్రతి వ్యక్తికి పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలను జనసేన పార్టీ ఆశయాలను తెలియజేశారు. 2024లో గెలుపే లక్ష్యంగా పవన్ కళ్యాణ్ నిర్వహిస్తున్న వారాహి యాత్ర వివరాలను ఆంధ్ర రాష్ట్ర ప్రజల కోసం పవన్ కళ్యాణ్ చేస్తున్న హామీలను గండ్రం ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో కష్ణాజిల్లా జనరల్ సెక్రెటరీ బత్తిన హరి రామ్ ,పెడన నియోజవర్గ జనసేన నాయకులు ఎస్ వి బాబు,, కనపర్తి వెంకన్న, గండ్రం మాజీ సర్పంచ్ గుడివాడ వెంకట్రావు పాల్గొన్నారు.

## గవర్నర్‌ను కలిసిన కలెక్టర్

**ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) :** రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ ను జిల్లా కలెక్టర్ పి.రాజా బాబు సోమవారం విజయవాడలోని రాజ్‌భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు.

# మౌలిక సదుపాయాల కల్పనకు వినతి

**ప్రజాశక్తి-కోడూరు :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపడుతున్న జగనన్న కాలనీలో చిన్నపాటి వర్షం పడితే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని స్వతంత్రపురం, కోడూరు సంత మార్కెట్ వెనుక జగనన్న కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం స్పందన కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఆకుల పాండురంగారావుకు జగనన్న కాలనీవాసులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ చిన్నపాటి వర్షం పడితేనే రహదారులు మొత్తం మునిగిపోయి, నడుద్దాం అంటే కూడా తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని, ఎన్నిసార్లు చెప్పినా కూడా కనీసం పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. జగనన్న కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలని గత రెండు సంవత్సరాల నుండి కూడా తిరుగుతున్నా కూడా ఏ, ఒక్కరు పట్టించుకోవడంలేదని వర్షాకాలంలో మా కాలనీలో నిలిచిన నీటి వల్ల ఎక్కడ పాములు, విష సర్పాలు వస్తాయో భయం గుప్పెట్లో బతకాల్సి వస్తుందని, మా యొక్క సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వారు కోరారు. వర్షం పడితే వర్షపు నీటిలోనే నడవాల్సి వస్తుందని ఆ నీటిలోనే భవనాలను నిర్మించుకోవాల్సి వస్తుందని, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మా గురించి కనీసం పట్టించుకోనే వారు లేరా అంటూ అధికారులకు వినిపించుకున్నారు.

బురదమయంగా ఉన్న జగనన్న కాలనీలు

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**ప్రజాశక్తి-వన్‌టౌన్:** పశ్చిమ నియోజకవర్గంలోని 50వ డివిజన్లో అభివద్ధి పనులకు డివిజన్ కార్పొరేటర్ బి సత్యబాబు సోమవారం శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు.

గొల్లపాలెం గట్టు జెండా చెట్టు వద్ద రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు, రావి చెట్టు రామాలయం వీధి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఇ శ్రీనివాసరావు, స్థానిక పెద్దలు, సిపిఎం నాయకులు జి.నాగరాజు, పి.రాజు, కె.నాని, వై.పైడారావు, సిహెచ్ దుర్గారావు, యల్. చిన్న తదితరులు పాల్గొన్నారు.

## సర్టిఫికెట్లు పంపిణీ

**ప్రజాశక్తి-భవానీపురం:** పశ్చిమ నియోజకవర్గంలోని 43, 44వ డివిజన్‌లలో సోమవారం జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు పాల్గొని అర్హులకు సంబంధిత ధవీకరణ పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, స్థానిక కార్పొరేటర్లు బాపతి కోటిరెడ్డి, మైలవరపు రత్నకుమారి, వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మైలవరపు దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకులు పంపిణీ

**ప్రజాశక్తి-వన్‌టౌన్:** సామాజిక సేవా కార్యక్రమాల్లో రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ ఈస్ట్ ముందుంటుందని ఆ క్లబ్ అధ్యక్షులు బాయన బాబూజీ (బాబ్జీ) చెప్పారు. సోమవారం విజయవాడ సత్యనారాయణపురంలోని గాయత్రి కల్యాణ మండపము నందు రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ ఈస్ట్ ప్రెసిడెంట్ బాయన బాబూజీ , శ్రీ గాయత్రి సొసైటీ ట్రెజరర్ జె. కె.సుబ్బారావు ఆధ్వర్యంలో 25 మంది పేద బ్రాహ్మణ వృద్ధ

మహిళలకు ప్రతి ఒక్కరికి 10 కిలోల బియ్యం, నిత్యావసర వస్తువులు పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ గుండారపు శ్రీనివాసరావు, డిస్ట్రిక్ట్ సెక్రటరీ మాలపాక భాస్కరరావు, అసిస్టెంట్ గవర్నర్ పిళ్లా మోహనరావు, ముదిలి మోహనరావు, గణేష్ సుబ్బారావు, గుత్తా శ్రీరామ్ , కె.రవికుమార్, బబ్బూరి భూపాల్, అమానుల్లా పాల్గొన్నారు.

## 'కాపునాడు' వార్షికోత్సవ వేడుకలు

**ప్రజాశక్తి-వన్‌టౌన్:** వంగవీటి మోహన రంగాకు అనుబంధంగా 1988 జులై 10వ తేదీన 20 లక్షల మందితో అత్యంత వేడుకగా జరిగిన కాపునాడు మహాసభ జరిగి నేటికి 35 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా గాంధీనగర్‌లో

ఉన్న కాపునాడు కేంద్ర కార్యాలయంలో 35వ వార్షికోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. కాపునాడు జాతీయ అధ్యక్షులు గాళ్ళ సుబ్రమణ్యం నేతత్వంలో జరిగిన కార్యక్రమానికి ఆనాడు కాపునాడు మహాసభలో పాల్గొని సభ విజయవంతం కావడానికి తమవంతు సేవలందించిన కాపునేతలు, ప్రముఖులను ఈ సంద్భంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాపు నాయకులు ఆకుల శ్రీనివాస్ కుమార్, దాసరి శంకర్ రావు, మహిళా కాపునాడు ప్రధాన కార్యదర్శి కన్నా రజనీ, కాపునాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూనప రెడ్డి రమేష్, కాపునాడు విజయవాడ నగర వ్యూహకర్త దుట్టా మురళి, దళిత బహుజనఫ్రంట్ జాతీయ అద్యక్షులు కొరివి వినయ్ కుమార్, ప్రముఖ రాజకీయ విశ్లేషకులు చెవుల కష్ణాంజనేయులు, విక్రమ్ నాగు, చల్ల శ్రీనివాస్, రేపల్లె గణేష్, పోతుకురి సాంభశివరావు, కాపునాడు స్టేట్ మీడియా కో ఆర్డినేటర్ తుపాకుల మహేష్, శ్రీ కష్ణదేవరాయ కళాపీఠం అధ్యక్షులు పులిగడ్డ సత్యనారాయణ, అడపా నాగశ్రీ, విజయలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ కాపు నాయకులు ఆకుల శ్రీనివాసకుమార్ తదితరులను సత్కరించారు.

# ఓటర్ల జాబితా తయారీకి సహకారం అవసరం

## రాజకీయ నేతలతో సబ్‌కలెక్టర్ అదితిసింగ్

**ప్రజాశక్తి-విజయవాడ:** తప్పులు లేని ఓటర్ల జాబితా తయారీకి రాజకీయ పార్టీలు సహకరించాలని సబ్ కలెక్టర్ అదితిసింగ్ కోరారు. విజయవాడ తూర్పు నియోజక వర్గ పరిధిలోని స్పెషల్ సమ్మరీ రివిజన్ ఆఫ్ ఎలెక్టోరల్ -2024, డోర్ టు డోర్ సర్వే లో భాగంగా గుర్తింపు పొందిన రాజకీయ పక్షాల ప్రతినిధులతో సబ్ కలెక్టర్ అతిథి సింగ్ ఆమె కార్యాలయంలో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ అదితిసింగ్ మాట్లాడుతూ చీఫ్ ఎలక్ట్రోరల్ ఆఫీసర్ ,కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు నియోజవర్గ పరిధిలో బూత్ లెవెల్ అధికారులు ఓటర్ల జాబితా డోర్ టు డోర్ సర్వే నిర్వహిస్తు న్నారన్నారు. ఓటరుగా నమోదు కాని వారిని ఓటరుగా నమోదు చేయటం, మరణించిన ఓటర్లను గుర్తిచడం, డూప్లికేట్ , బదిలి అయిన ఓటర్ల మార్పులు, ఒకే వ్యక్తికి రెండు ఓట్లు గుర్తించడం జరుగుతుందన్నారు. వంద సంవత్సరాలకు పై బడిన ఓటర్లు, ఒకే డోర్ నెంబర్ నెంబర్ లో 10 లేదా 15 కన్నా ఎక్కువ ఉన్న ఓటర్లు గుర్తించడం, పోలింగ్ కేంద్రాలను పరిశీలించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో భాగంగా స్పెషల్ క్యాంపైన్ లో బూత్ లెవెల్ అధికారులచే పోలింగ్ కేంద్రముల వద్ద ఫారం 6, 7, 8 దరఖాస్తులు తీసుకునేందుకు, తగు సూచనలు చేసేందుకు పోలింగ్ స్టేషన్ పరిధిలో బూత్ లెవల్ అధికారి మరియు బూత్ లెవల్ ఏజెంట్ పరస్పర సహకారం తో తప్పులు లేని ఓటర్ల లిస్టు తయారు చేసేందుకు రాజకీయ పక్షాలు బూత్ లెవెల్ ఏజెంట్ల వివరాలను త్వరగా అందజేయాలని కోరారు. ఈ సమావేశంలో ఏఈఆర్‌ఒలు, తూర్పు ,సెంట్రల్ తహసీల్దార్లు, అసిస్టెంట్ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ అసిస్టెంట్ డైరెక్టర్, హార్టికల్చర్ బాలాజీ కుమార్, స్పెషల్ డిప్యూటీ తహసీల్దార్, టిడిపి నాయకులు కోనేరు రాజేష్, వైసిపి నగర నగర అధ్యక్షులు బొప్పన భవకుమార్, సిపిఎం నాయకులు మురహరిరావు, సిపిఐ నాయకులు లంక దుర్గ రావు తదితరులు పాల్గొన్నారు.

# రెల్లి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన

**ప్రజాశక్తి-వన్‌టౌన్:** స్థానిక 49వ డివిజన్ టైలర్ పేటలో రెల్లి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సోమవారం పశ్చిమ శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ సీఎం అభివద్ధి నిధుల నుండి రూ. 25 లక్షలతో నిర్మిస్తున్నట్లు తెలిపారు. కమ్యూనిటీహాల్ పునర్ నిర్మాణం చెయ్యాలని సంఘం సభ్యులు తెలిపారని, దానికి అనుగుణంగా వెంటనే నిర్మాణానికి శంఖుస్థాపన చేసుకోవడం జరిగిందన్నారు.మూడు నాలుగు నెలల్లో నిర్మిస్తాం అని హామీ ఇచ్చారు. నగరాన్ని అభివద్ధి చేసందుకు సీఎం పూర్తి సహకారం అందిస్తున్నారన్నారు.నియోజకవర్గంలో రోడ్లు అన్ని వేస్తున్నాం అన్నారు.జలీల్ ఖాన్ ,కేశినేని నానీలు నియోజకవర్గ అభివద్ధిని గాలికి వదిలేశారన్నారు.జలీల్ ఖాన్ ఇంటి రోడ్ కూడా నేనే వేసా అని గుర్తుచేశారు.అమరావతి పేరుతో విజయవాడ నగర అభివద్ధిని గాలికి వదిలేశారన్నారు.కొత్త పైపులైన్లు కూడా వేస్తున్నాం అని తెలిపారు. పార్కులు అన్నీ అభివద్ధి చేశామన్నారు. వాలంటరీ వ్యవస్థ పై పవన్ మాటలు హేయమని వెలంపల్లి

విమర్శించారు. ప్రజలకు మేలు చేసే వ్యవస్థ వాలంటరీ వ్యవస్థ అని కొనియాడారు.పవన్ వ్యాఖ్యల పై బీజేపీ వాళ్ళు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి,స్థానిక కార్పొరేటర్ బుల్లా విజయ్ కుమార్,55వ డివిజన్ కార్పొరేటర్ శీరంశెట్టి పూర్ణచంద్రరావు, రెల్లి జన సంక్షేమ సంఘం అధ్యక్షులు చెన్నా రాజు, కార్యదర్శి మీసాల సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్లోకి సోనీ ఇయర్‌బడ్స్

**ప్రజాశక్తి-విజయవాడఅర్బన్:** సోనీ నుండి డబ్ల్యుఎఫ్‌సి 700 ఎన్ వైర్‌లెస్ నాయిస్ ఇయర్‌బడ్‌లను మార్కెట్లోకి తీసుకువచ్చినట్లు సోనీ సెంటర్ మేనేజర్ ఈశ్వర్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆడియో టెక్నాలజీలో సరికొత్తగా ఆవిష్కరణలు తీసుకువచ్చినట్లు తెలిపారు. సోనీ యొక్క ఆడియో లైనప్‌కు విశేషమైన జోడింపుతో సంగీత ప్రియులను ఆకట్టుకునే విధంగా రూపొందించినట్లు తెలిపారు. గతంలో నేని విధంగా అత్యుత్తమ ధ్వని నాణ్యతను అనుభవించే విధంగా కంపెనీ తయారు చేసినట్లు పేర్కన్నారు. ఈ ఇయర్ బడ్స్ అన్ని సోనీ రిటైల్ స్టోర్లలోనూ,చ సోనీ పోర్టల్‌లోనూ ప్రధానమైన ఎలక్ట్రానిక్ స్టోర్లలోనూ అందుబాటులో ఉంటాయని తెలిపారు.

## సివిఆర్ ఫ్లైఓవర్‌కు మరమ్మతులు చేయాలని వినతి

**ప్రజాశక్తి-వన్‌టౌన్:** ప్రమాదాలకు నిలయంగా ఉన్న చనుమోలు వెంకట్రావు ఫ్లై ఓవర్‌పై వెంటనే రోడ్డు వేయాలని రోడ్లు భవనాల శాఖ కార్యాలయంలో డిప్యూటీ సూపరింటెండెంట్ ఇంజనీర్ జి.వెంకన్నదొరకి సిపిఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు, సోమవారం మెమోరాండం అందచేశారు. సివిఆర్ ఫ్లైఓవర్ రోడ్డు గుంతలతో అస్థవ్యస్థంగా వుండుటవలన తరచూ వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయని పేర్కొన్నారు. అత్యంత రద్దీగా తయారైన ఈ రోడ్డు సక్రమంగా లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రజల ఇబ్బందులను గమనించి, ప్రమాదాలు నివారించేందుకు తక్షణమే ఈ రోడ్డు వేసేందుకు తగు చర్యలు తీసుకోవలసినదిగా మెమోరాండంలో కోరారు . ఈ కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి నక్క వీరభద్రరావు, కార్యదర్శి వర్గ సభ్యులు తాడి పైడియ్య, పంచదార్ల దుర్గాంబ తదితరులు పాల్గొన్నారు.

## అన్నప్రసాదం పరిశీలన

**ప్రజాశక్తి-వన్‌టౌన్**

దుర్గమ్మ దేవాలయంలో ప్రతిరోజు దేవాలయానికి వచ్చే భక్తుల కోసం అన్న ప్రసాద వితరణ జరుగుతుంది. ఈ నేపథ్యంలో సోమవారం మహామండపం రెండవ అంతస్తు నందు జరుగుతున్న అన్నదాన కార్యక్రమం ఆలయ పాలకమండలి చైర్మన్ కర్నాటి రాంబాబు పరిశీలించారు. అనంతరం అన్నప్రసాదాన్ని చైర్మన్ కర్నాటి రాంబాబు స్వీకరించారు. మరియు అన్నప్రసాదం స్వీకరిస్తున్న పలువురు భక్తులను చైర్మన్ అన్నదానం మరియు ఇతర ఏర్పాట్లపై అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. భక్తులు అందరూ సంతప్తిని వ్యక్తపరిచినట్లు తెలిఆపరు. అన్నదానం సిబ్బందితో మాట్లాడి అన్నదాన కార్యక్రమం గురించి వివరాలు తెలుసుకుని, అనంతరం సిబ్బందికి సూచనలు చేశారు.

## రూ.30కే టమాటా పంపిణీ

**ప్రజాశక్తి-వన్‌టౌన్:** విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో ఉత్తరాంధ్ర ఇంచార్జ్. మాజీ ఎమ్మెల్సీ బుద్ధ వెంకన్న, మైనార్టీ బీసీ నాయకులు, మాజీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ నాగులు మీరా ఆధ్వర్యంలో నగరంలో రోజుకో ప్రదేశంలో కేజీ రూ.30 లకు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో టమాటాలు అందించడం జరుగుతుంది.

ఈ సందర్భంగా సోమవారం 35వ డివిజన్ డేవిడ్ రాజు వీధి వద్ద టిడిపి నాయకులు కాండ్రేగుల రవీంద్ర పార్టీ నాయకులతో కలిసి టమాటాల పంపిణీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బోదాల నంద కుమారి, చార్లెస్ , కర్రీ సునీత, ఈగల సాంబ, చీపులి వెంకటేశ్వరరావు, దంగేటి శివరాం ప్రసాద్, బొక్కం సత్తిబాబు, గుండు సుధాకర్, ముద్దాన నారాయణరావు, మాచర్ల నరసింహారావు, బాబురావు, దుంపల రాంబాబు, బొమ్మిడి రాము తదితరులు పాల్గొన్నారు.

# పవన్ వ్యాఖ్యలపై వాలంటీర్ల నిరసన

**ప్రజాశక్తి-వన్‌టౌన్:** వలంటీర్లపై పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ పశ్చిమ నియోజకవర్గంలోని మహిళా వాలంటీర్లు సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. 43వ డివిజన్ ఊర్మిళానగర్‌లోని వైఎస్ఆర్ విగ్రహం వద్ద పవన్ కళ్యాణ్ చిత్ర పటాన్ని చెప్పులతో కొట్టి చిత్రపటాన్ని కాల్చి బూడిద చేశారు. వాలంటరీ వ్యవస్థను దూషించిన పవన్ కల్యాణ్ వాలంటరీ లోకానికి క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. వాలంటరీ వ్యవస్థ జోలికొస్తే తాటతీస్తామని మహిళా వాలంటీర్లు హెచ్చరించారు. కాగా వాలంటీర్లు చేసిన నిరసనకు విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, 44వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి పాల్గొన్నారు. **ప్రజాశక్తి-జగ్గయ్యపేట:** పట్టణంలోని 14 సచివాలయాలకు సంబంధించిన వలంటీర్లు నిరసన వ్యక్తం చేశారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద పవన్ కళ్యాణ్ చిత్రపటాలను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్‌లు తుమ్మల ప్రభాకర్, హాఫీజున్నిసా ఫిరోజ్ ఖాన్, పట్టణ అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్ బాజీ, భవానీప్రసాద్, ముసిని రాజ్యలక్ష్మి, కన్నమల శామ్యూల్, నాయకులు కాసర్ల బాలస్వామి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-తిరువూరు:** తిరువూరు16, 17 వార్డుల వైసిపి ఇంచార్జులు జాకీర్, తిరుమలసెట్టి వేణు

జగ్గయ్యపేటలో...

ఆధ్వర్యంలో వలంటీర్లు పవన్‌కళ్యాణ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనాధ్, నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం:** ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్ గాంధీ విగ్రహం నుండి పోలీస్ స్టేషన్ వరకు వలంటీర్లు ర్యాలీ నిర్వహించారు. అనంతరం సిఐ పి.శ్రీనుకు ఫిర్యాదు చేశారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.